# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

సంపుటి : 2 | సంచిక : 299 | శనివారం | 29 - 03 - 2025 | పేజీలు : 8 | వెల : 5.00 | www.telanganamuchatlu.in




## కొనసాగుతున్న సహాయక.. చర్యలు!

**నాగర్ కర్నూల్, తెలంగాణ ముచ్చట్లు :** నాగర్‌కర్నూల్ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటన జరిగిన విషయం అందరికి తెలిసిందే.. నాగర్ కర్నూల్ జిల్లాలోని దోమలపెంట వద్ద ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో జరిగిన ప్రమాద ఘటనలో చిక్కుకున్న వారికోసం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇద్దరు ఇంజనీర్లు, ఇద్దరు టన్నెల్ బోరింగ్ మిషన్ ఆపరేటర్లు, నలుగురు కార్మికులు సొరంగంలో కూలిన మట్టిలో చిక్కుకుపోయి నేటికీ ఐదు వారాలు గడిచిపోయింది. ఇప్పటివరకు జరిగిన సహాయక చర్యల ద్వారా కేవలం ఇద్దరిని మాత్రమే బయటకు తీయగలిగారు. ఎస్డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి, ఆర్మీ, కేరళ పోలీస్, క్యాడవార్ డాగ్స్ వంటి రెస్క్యూ టీంలు దాదాపు 600 మంది.. మూడు స్విఫ్ట్‌ల్లో నిరంతరాయంగా సహాయక చర్యలు చేపడుతున్నా ఫలితం లేకుండా పోతుంది. సొరంగంలో కార్మికులపై కూలిన మట్టిని తొలగించేందుకు రెస్క్యూ టీంలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఉబికి వస్తున్న ఊట నీటితో సొరంగమంతా బురదమయంగా మారడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తుంది. అయినప్పటికీ కన్వేర్ బెల్ట్ సహాయంతో బురద మట్టిని ఎప్పటికప్పుడు బయటకు తరలిస్తున్నారు. కార్మికుల మృతదేహాలను గుర్తించేందుకు అడ్డుగా ఉన్న బోరింగ్ మిషన్‌ను కటింగ్ చేస్తూ ఎప్పటికప్పుడు లోకో ట్రైన్ ద్వారా శకలాలను బయటకు పంపిస్తున్నారు. ఇటీవల లభ్యమైన మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో మరో డెడ్ బాడీ ఉన్నట్లు గుర్తించిన రెస్క్యూ బృందాలు బయటకు తీసేందుకు శ్రమిస్తున్నాయి. కార్మికులకుపై పడిన బురద మట్టి, సున్నం మట్టి బిగుసుకుపోవడంతో మట్టిని తొలగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గురువారం కేడవార్ డాగ్స్‌ను తెప్పించి మరోసారి సొరంగంలో పరిశీలించినా దుర్వాసన వల్ల మృతదేహాలను గుర్తించక పోయినట్టు తెలుస్తుంది. శుక్రవారం ఏడున్నర గంటల ప్రాంతంలో రెస్క్యూ బృందాలు మరోమారు టన్నెల్లోకి సహాయక చర్యలు చేపట్టేందుకు బయలుదేరాయి. రెస్క్యూ బృందాలు మధ్యాహ్నం తర్వాత బయటకు వచ్చే అవకాశం ఉండడంతో మనోజ్ కుమార్ మృతదేహానికి సమీపంలో ఉన్న మరో వ్యక్తి డెడ్ బాడీ వివరాలు తెలిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక చర్యల పర్యవేక్షణ కోసం ప్రభు త్వం శివశంకర్ అనే ఓ ప్రత్యేక అధికారిని నియమించింది. గత మూడు రోజులుగా ఆయన సమక్షంలోనే రెస్క్యూ బృందాలు సొరంగంలోసహాయక చర్యలు చేపడుతున్నాయి.

## విష్ణు ప్రియకు ఎదురు దెబ్బ

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**



బెట్టింగ్ యాప్‌ల కేసులో నటి విష్ణుప్రియకు తెలంగాణ హైకోర్టులో ఎదురు దెబ్బ తగిలింది. మియాపూర్ పోలీసులు తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ కొట్టేయాలంటూ ఆమె హైకోర్టులో ఇటీవల పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను శుక్రవారం తెలంగాణ హైకోర్టు విచారించింది. ఎఫ్ఐఆర్ కొట్టేసేందుకు.. అలాగే ఈ దర్యాప్తుపై స్టే విధించేందుకు హైకోర్టు నిరాకరించింది. అంతేకాకుండా..ఈ కేసులో పోలీసులకు సహకరించాలని విష్ణు ప్రియను హైకోర్టు ఆదేశించింది. అలాగే చట్ట ప్రకారం ముందుకు వెళ్లాలని పోలీసులకు హైకోర్టు స్పష్టం చేసింది. బెట్టింగ్ యాప్‌లపై ప్రచారం చేసిన పలువురు నటులు, ఇన్‌ఫ్లూయన్సర్లపై మియాపూర్‌తోపాటు పంజాగుట్ట పోలీసులు పలు కేసులు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఆ క్రమంలో వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారిస్తున్నారు. ఈ నేపథ్యంలో ముందస్తుగా పలువురు హైకోర్టును ఆశ్రయిస్తున్నారు. బెయిల్ పొందేందుకు పిటిషన్లు దాఖలు చేస్తున్నారు.



## దేవాదుల పైప్‌లైన్ లీక్..

**హనుమకొండ జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :** హనుమకొండ జిల్లా ధర్మసాగరం మండలం సాయిపేటలో దేవాదుల పైప్‌లైన్ లీకైంది. దీంతో ఆకాశాన్ని తాకేలా నీరు పైకి ఎగసిపడ్డాయి. అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా పోతున్నది. ధర్మసాగర్ పంపు హౌస్ నుంచి గండిరామారం రిజర్వాయర్‌లోకి గోదావరి జలాలు పైప్‌లైన్ గుండా వెళ్తున్నాయి. అయితే విద్యుత్ సబ్‌స్టేషన్‌లో పవర్ ఫెయిల్యూర్ కారణంగా మోటార్ ట్రిప్ అయింది. దీంతో పైప్‌లైన్ పగలిపోవడంతో ఫౌంటేన్‌ను తలపించేలా భారీగా నీరు పైకి ఎగసింది. అయితే అధికారుల నిర్లక్ష్యం కారణంగా నీరు వృధాగా పోతున్నదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రిటైర్డ్ అధికారులకు షాక్..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ సహా రిటైర్డ్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం షాకిచ్చింది. రిటైర్డ్ అయిపోయిన తర్వాత కూడా డ్యూటీలో కొనసాగుతున్న అధికారులను ప్రభుత్వం తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగంలో మార్చి 31 నాటికి 177 మంది రిటైర్డ్ ఉద్యోగులను తొలగించనున్నారు. వీరిలో హైదరాబాద్ మెట్రో రైల్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్వీఎస్ రెడ్డి కూడా ఉన్నారు. హెచ్ఎండీఏ నుంచి 64 మంది రిటైర్ అయిన తర్వాత కూడా కొనసాగుతున్న అధికారులను టర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీలో 46, వాటర్ బోర్డులో 7 మందిని టెర్మినేట్ చేస్తూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ & అర్బన్ డెవలప్‌మెంట్ ఆదేశాలిచ్చింది.మేయర్ గా పనిచేస్తున్న విజయ్ కృష్ణ, మేయర్ పేషన్‌లో పనిచేస్తున్న రాజు కుమార్‌ను కూడా టెర్మినేట్ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీరందర్నీ వెంటనే టాప్ ప్రయారిటీపై తొలగించాలని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ అధికారులు ఆదేశాలిచ్చారు. ఇందులో మెట్రో రైల్ ఎండీతో పాటు 28 మందిని సైతం అధికారులు తొలగించారు. 2007లో హైదరాబాద్ మెట్రో రైల్ ఏర్పడినప్పటి నుంచి ఎన్వీఎస్ రెడ్డి మేనేజింగ్ డైరెక్టర్‌గా పనిచేశారు. అంతకుముందు, ఆయన జీహెచ్ఎంసీ ట్రాఫిక్, రవాణా విభాగానికి అదనపు కమిషనర్‌గా కూడా పనిచేశారు. అధికారిగా తన సర్వీసును విడిచిపెట్టి రాష్ట్ర ప్రభుత్వంలో చేరారు. పర్మినెంట్ ఎండీగా అయ్యారు. రిటైర్మెంట్ తర్వాత కూడా ఆయన పదవీకాలం కొనసాగింది. వాటర్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎమ్ సత్యనారాయణ, టీజీ జాయింట్ కలెక్టర్ ఎస్ సత్యయ్య, ఫార్ములా ఇ-రేస్ కేసులో పేరున్న హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే పదవుల నుంచి వైదొలిగారు... అన్ని ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు,సచివాలయ విభాగాల ప్రధాన కార్యదర్శులు మార్చి 31 నాటికి రిటైర్మెంట్ తర్వాత పనిచేస్తున్న అన్ని రిటైర్డ్ ఉద్యోగుల సర్వీసులు, నియామకం, కాంట్రాక్ట్ లేదా అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన, వేతనం, కార్పొరేషన్లు,బోర్డులు, రాష్ట్ర స్థాయి కార్యాలయాల్లోని అన్ని ప్రభుత్వ సంస్థలతో సహా సంబంధం లేకుండా తొలగించాలని ఆదేశించారు.ఈ రిటైర్డ్ అధికారులు ఇప్పటికీ అవసరమయ్యే విభాగాలు.. ■ మిగతా 4లో..

## కాంగ్రెస్ పార్టీ.. నిజాలు మాట్లాడాలి



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, ఇకనైనా నిజాలు మాట్లాడాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సూచించారు. కాంగ్రెస్ తాము ఇన్నాళ్లు చెప్పినవి అబద్ధాలు అని ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని అన్నారు. శాసనమండలిలో ఇవాళ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీల విలేకరుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడారు. అప్పులపై కాంగ్రెస్ నేతల తప్పులు బయట పడ్డాయని అన్నారు.రాష్ట్రం అప్పులు మొత్తం రూ.4.42 లక్షలుగా పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, కానీ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రూ.8 లక్షల కోట్లు అప్పులున్నాయని దుష్ప్రచారం చేస్తున్నారని కవిత విమర్శించారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటికైనా నిజాలు చెప్పాలని అన్నారు. అబద్ధాలు చెబుతున్నామని కాంగ్రెస్ పార్టీ ఒప్పుకుంటే మర్యాదగా ఉంటుందని సూచించారు. కాళేశ్వరం బ్యారేజీలు కూలిపోతాయన్నదానిలో వాస్తవం లేదని, స్వయంగా ఇరిగేషన్ మంత్రి మండలిలో ఈ విషయం చెప్పారని అన్నారు. 'నీళ్లు ఇవ్వగలిగి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం కాదా..?' అని కవిత ప్రశ్నించారు. ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే ఉంటామని చెప్పారు. ఏప్రిల్ 27న ఎల్కతుర్తి వద్ద బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ జరుగుతుందని ఆమె తెలిపారు. మహాకుంభ మేళా తరహాలో సభను నిర్వహిస్తామని అన్నారు. ఇదే ఐదు వసంతాల బీఆర్ఎస్ పార్టీ ఉత్సవాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొనాలని కవిత పిలుపు నిచ్చారు. శాసనమండలిలో బీఆర్ఎస్ ప్రజల గొంతుకగా వ్యవహరించిందని అన్నారు. సమన్వయంతో అన్ని అవకాశాలను వాడుకొని ప్రభుత్వాన్ని ప్రశ్నించామని, అన్ని చర్చల్లో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టామని కవిత చెప్పారు. ప్రజలు, రైతులు, మహిళలు ఇలా అన్ని వర్గాల సమస్యలపై గళమెత్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రతి రోజు వినూత్న రీతిలో నిరసనలు తెలిపామని గుర్తుచేశారు. కేసీఆర్‌పై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలపై కూడా సభలో నిరసన తెలిపామని అన్నారు.



## వేసవి దృష్ట్యా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్..!

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** వేసవి దృష్ట్యా తెలంగాణ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. వేసవికాలంలో నీటి సమస్యలు రాకుండా పటిష్ట చర్యలు తీసుకుంటుంది. ఈ మేరకు ఎర్ర మంజిల్‌లోని మిషన్ భగీరథ కార్యాలయంలో సీఈ, ఎస్ఈ, ఈఈ, డీఈలతో మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లాల వారీగా తాగు నీటి సరఫరాపై సమీక్షలో మంత్రి సీతక్క చర్చించారు. క్షేత్రస్థాయి పరిస్థితులు ఎప్పటికప్పుడు నివేదించాలని అన్నారు. వారంలో నాలుగు రోజులు మిషన్ భగీరథ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలోనే ఉండాలని చెప్పారు. మండలాన్ని యూనిటీగా తీసుకుని ఎంపీడీవో, ఇంట్రా ఏఈ, గ్రిడ్ ఏఈ, మండల స్పెషల్ ఆఫీసర్‌లతో కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.ఈ కమిటీలు సమన్వయంతో పని చేసి ఎక్కడ తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని చెప్పారు. వరుసగా పండుగలు వస్తున్నాయని.. ప్రజలంతా ఊర్లలోనే ఉంటారు..మూడు రోజుల పాటు తాగునీటి సరఫరాకు ఇబ్బందులు రావద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునే విధంగా ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నామని తెలిపారు. పంచాయతీరాజ్ రోడ్లు, ఆర్ అండ్ బీ రోడ్లు, ఎలక్ట్రిసిటీ పనుల వల్ల ఎక్కడెక్కడ మిషన్ భగీరథ పైపులు దెబ్బతింటున్నాయో చూడాలని వాటిని వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. దీనివల్ల అక్కడక్కడ తాత్కాలికంగా కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. జిల్లా కలెక్టర్లతో, వర్క్ ఇన్స్పెక్టర్లతో సమన్వయం చేసుకొని అభివృద్ధి పనుల సందర్భంగా మిషన్ భగీరథ పైపులు డ్యామేజ్ కాకుండా చూసుకోవాలని సూచించారు. నీటి సరఫరాలో ఏదైనా సమస్యలు తలెత్తితే.. ■ మిగతా 4లో..



# ట్రంప్ మరో సంచలన నిర్ణయం

**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 2.0 పాలనలో దూకుడు ప్రదర్శిస్తున్నారు. సంచలన నిర్ణయాలతో అమెరికన్లను, ప్రపంచ దేశాలను భయపెడుతున్నారు. ఇప్పటికే చైనా, కెనడా, మెక్సికోపై సుంకాలు పెంచారు. ఏప్రిల్ 2 నుంచి ప్రపంచ దేశాలన్నింటిపై సుంకాలు విధిస్తామన్నారు. ఇప్పుడు దిగుమతి కార్లపైనా సుంకాలు విధించాలని నిర్ణయించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన నిర్ణయం తీసుకున్నారు. విదేశాల్లో తయారై యూఎస్‌లోకి దిగుమతయ్యే అన్ని కార్లపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు బుధవారం వైట్‌హౌస్‌లో ప్రకటించారు. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానుంది. 'అమెరికాలో తయారుకాని కార్లపై 25శాతం సుంకం విధిస్తున్నాం. ఇది శాశ్వత చర్య. ఇక్కడ తయారయ్యే వాహనాలపై మాత్రం సుంకాలు ఉండవు. ఈ నిర్ణయం మా ఆర్థిక వృద్ధిని పెంచి, ఇప్పటివరకూ చూడని అభివృద్ధిని సాధిస్తుంది' అని ట్రంప్ వెల్లడించారు. ఈ ప్రకటనలో చైనాపై ప్రత్యేక దృష్టి సారించారు. చైనా నుంచి దిగుమతయ్యే వస్తువులపై తొలుత 10 శాతం సుంకం విధించిన ట్రంప్, ఆ తర్వాత దాన్ని 20 శాతానికి పెంచారు. ఇప్పుడు చైనాకు ఓ ఆసక్తికర ఆఫర్ ప్రకటించారు. ప్రముఖ షార్ట్ వీడియో యాప్ టిక్‌టాక్‌ను విక్రయిస్తే, సుంకాలను తగ్గించే అవకాశం ఉందని, అవసరమైతే ఒప్పంద గడువును కూడా పొడిగిస్తామని విలేకరులతో చెప్పారు. టిక్‌టాక్‌పై అమెరికా ఇటీవల నిషేధం విధించిన సంగతి తెలిసిందే. యూఎస్ నిబంధనలకు కట్టుబడనందుకు జనవరి గూగుల్, ఆపిల్ ప్లే స్టోర్ల నుంచి ఈ యాప్‌ను తొలగించాయి. అయితే, ట్రంప్ నిషేధ అమలును వాయిదా వేయడంతో టిక్‌టాక్ మళ్లీ యాప్ స్టోర్లలో అందుబాటులోకి వచ్చింది. అమెరికాలో దీనికి 170 మిలియన్ల మంది వినియోగదారులు ఉన్నారు. టిక్‌టాక్ కొనుగోలు గురించి ఎలాన్ మస్క్ పేరు వార్తల్లో వచ్చినా, ఆయన దాన్ని తోసిపుచ్చారు.ట్రంప్ ఇటీవల 'సావరిన్ వెల్త్ ఫండ్' సృష్టించాలని ట్రెజరీ, వాణిజ్య విభాగాలను ఆదేశించారు. ఈ ఫండ్‌తో టిక్‌టాక్‌ను కొనుగోలు చేసే అవకాశం ఉందని సూచించారు. ఈ నిర్ణయాలు అమెరికా ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు, వాణిజ్య విధానంలో ట్రంప్ దూకుడును చాటుతున్నాయి.

# అమెరికా, భారత్ మధ్య చర్చలు



**న్యూఢిల్లీ,తెలంగాణ ముచ్చట్లు :**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన పరస్పర సుంకాలు ఏప్రిల్ 2 నుంచి అమల్లోకి రానున్న నేపథ్యంలో, భారత్?అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందంపై చర్చలు బుధవారం దిల్లీలో ప్రారంభమయ్యాయి. ఈ చర్చల్లో అమెరికా ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. భారత్‌ను చైనా, కెనడా, మెక్సికోలతో పోల్చి చూడబోమని యూఎస్ స్పష్టం చేసింది. ఈ దేశాలతో కరెన్సీ అవకతవకలు, అక్రమ వలసలు, భద్రతా సమస్యలు ఉన్నప్పటికీ, భారత్‌తో కేవలం సుంకాల సమస్య మాత్రమే ఉందని పేర్కొంది. ఈ సమస్యను ఇరు దేశాలు సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలని భావిస్తున్నాయి. ఈ చర్చల కోసం వాషింగ్టన్‌వాణిజ్య అధికారి బ్రెండన్ లించ్ తన బృందంతో భారత్‌కు చేరుకున్నారు. శుక్రవారం నాటికి ఇరు దేశాలు ఒక ఒప్పందానికి చేరుకునే అవకాశం ఉంది. ఈ ఒప్పందం రెండు దేశాలకు సంతృప్తికరంగా ఉంటుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఏప్రిల్‌లో వాషింగ్టన్‌కు పర్యటించనున్నారు. ఈ పర్యటనలో సుంకాలు, వాణిజ్యం, ఆర్థిక సంబంధాల బలోపేతంపై చర్చలు జరగనున్నాయి.ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి, మిత్ర దేశాలు, శత్రు దేశాలతో సంబంధం లేకుండా సుంకాలు విధిస్తున్నారు. భారత్ తమ వస్తువులపై భారీ సుంకాలు విధిస్తోందని ఆరోపిస్తూ, ఏప్రిల్(ంజూతీతిశ్రీ) నుంచి ప్రతీకార సుంకాలు అమలు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్‌ఇటీవల అమెరికా పర్యటనలో యూఎస్ వాణిజ్య ప్రతినిధులతో చర్చలు జరిపారు. సుంకాల తగ్గింపు, ద్వైపాక్షిక వాణిజ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించారుప్రధాని నరేంద్ర మోదీ ఇటీవలి అమెరికా పర్యటనలో ట్రంప్‌తో దౌత్య, వాణిజ్య, రక్షణ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ట్రంప్, సుంకాల విషయంలో ఎవరికీ మినహాయింపు లేదని, భారత్ అమెరికా దిగుమతులపై అధిక పన్నులు విధిస్తోందని, ఇకపై తాము కూడా అదే విధంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. ఈ చర్చలు ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తున్నాయి.

# ఆర్థిక ఇబ్బందులతో పసికందును చంపేసిన కన్న తల్లి

**రంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :**

ఆర్థిక ఇబ్బందులతో ఒక తల్లి తన 14 రోజుల పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపేసింది. మైలార్దేవ్ పల్లి ఆలీ నగర్లో హృదయ విదారక ఘటన జరగింది. పసికందుని బకెట్ నీళ్లలో వేసి చంపి ప్రమాదవశాత్తుగా క్రియేట్ చేసిన తల్లి విజ్జి. స్నానం చేసి వచ్చేసరికి బకెట్లో పసికందు పడిపోయిందని నాటకమాడింది. పోలీసులు తల్లే పసికందుని చంపినట్లుగా నిర్ధారించారు. ఆర్థిక సమస్యలతోనే పసికందుని చంపినట్లుగా గుర్తించారు. భర్త మణికి రెండు కిడ్నీలు చెడిపోవడం.. కుటుంబ పోషణ భారంగా మారడంతో పసికందును హత్య చేసినట్లు అనుమానిస్తున్నారు. తమిళనాడుకు చెందిన దంపతులు మణి, విజ్జు .. పొట్ట చేతపట్టుకొని హైదరాబాద్ వచ్చారు.

# కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..?

**ఇంటర్‌నెట్ డెస్క్, తెలంగాణ ముచ్చట్లు :**

భారతదేశానికి తలమానికగా ఉన్న కశ్మీర్ త్వరలోనే కనుమరుగు అవుతుందా..? అక్కడి వాతావరణం చూస్తుంటే అలాగే అనిపిస్తోంది. కశ్మీర్ కింద భూమి అపాయం అంచులో కొట్టుమిట్టాడుతోంది. కాలం గడుస్తున్న కొద్దీ.. కశ్మీర్‌లో పరిస్థితులు ఏవీ కలిసిరావడం లేదు. రాజకీ యం, పర్యావరణం.. ఏదీ కశ్మీర్‌ను కాపాడే కండీషన్‌లో లేవు. ఒకవైపు అభివృద్ధి పేరుతో పర్యావరణం పాడైపోతుంటే.. మరోవైపు, భూమిపై పెరుగుతున్న వాతావరణ మార్పు కశ్మీర్ ఊపిరిని స్లోగా మింగేస్తుంది. వెరసి, చల్లని ప్రదేశం కాస్తా సెగలు కక్కుతోంది. కశ్మీర్‌ని చూడని వాళ్లు ఎవరైనా ఉంటే.. త్వరగా వెళ్లి చూసేయండి. ఎందుకంటే, ఇంకొన్ని సంవ త్సరాల్లో కశ్మీర్ ఇప్పుడు అనుకుం టున్నంత అద్భుతంగా ఉండకపోవచ్చు. అందమైన మంచు అంతా కరిగిపోయి.. మనం రెగ్యుల ర్‌గా చూసే కొండలా రాళ్లు రప్పలు మట్టితోనే కనిపి ంచొచ్చు. ఇంకా లేదంటే.. అసలు కొండలన్నీ కూలిపోయి, అల్లకల్లోలంగా మారొచ్చు. పచ్చని భూమి, రహదారులు, వంతెనలన్నీ కుంగిపోయి భారీ గోతులే మిగలొచ్చు. విపరీతమైన భూకం పాలు, దారుణమైన ఉప్పెనలతో కశ్మీర్ కళ తప్పి పోవచ్చుఅవును.. వినడానికి చాలా కష్టంగా ఉన్నా.. జమ్మూ కశ్మీర్ భూమి కింద పెద్ద అపాయం దాగుంది. స్లో పాయిజన్‌లా అది ఆ ప్రాంతంలో భూమి బలాన్ని నీరుగారుస్తుంది. ఫలితంగా.. ఇంకొన్ని సంవత్సరాల్లో జమ్మూ కశ్మీర్, లడఖ్‌లో భూమి ద్రవంగా మారి, కుంగి పోయే ప్రమాదం ఉంది. కశ్మీర్ హిమాలయాల్లో శాశ్వతంగా పరుచుకున్న మంచు ప్రస్తుతం సాధారణం కంటే అత్యంత ఎక్కువగా కరగడం మొదలయ్యింది. ఇది ఒక ప్రత్యేకమైన పర్యా వరణ ముప్పుగా మారుతుందని ఇటీవలి అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి.అందంగా పరుచుకున్న ఈ శాశ్వత మంచు కరిగిపోవడం వల్ల.. పర్వత ప్రాంతంలోని 193 కిలో మీటర్ల మేర ఉన్న రోడ్లు.. 2 వేల 415 గృహాలు.. 903 ఆల్పైన్ సరస్సులు.. 8 జలవిద్యుత్ ప్రాజెక్టులకు ముప్పు పొంచి ఉందని ఒక కొత్త అధ్యయనంలో పరిశోధకులు కనుక్కున్నారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలోని భూమి కింద కనీసం రెండు సంవత్సరాలుగా నిరంతరం ఘనీభవించిన నేల, అవక్షేపాలు, రాతి మొదలైన వాటితో ఏర్పడిన పెర్మాఫ్రాస్ట్ ఉంది. మంచు గడ్డలా ఘనీభవి ంచిన ఈ భూమిపైన శాశ్వతంగా మంచు కప్పబడి ఉంటుంది. ఈ మంచులో ఎక్కువ భాగం అనేక సహస్రాబ్దాలుగా అలాగే ఉంది.అయితే, ఈ అధ్యయనంలో భాగంగా.. 2002 నుండి 2023 వరకు ఉపరితల ఉష్ణోగ్రతల ఎలా ఉన్నాయో తెలుసుకోడానికి ఉపగ్రహ డేటాను విశ్లేషించగా ఈ విషయం వెల్లడయ్యింది. 21 సంవత్సరాల కాలంలో ప్రతి సంవత్సరానికి 56కి పైగా చిత్రాలను పరిశీలించారు పరిశోధకులు. మొత్తం 11 వందల 76 భూ ఉపరితల ఉష్ణోగ్రత చిత్రాల డేటాసెట్ ద్వారా ఒక అం చనాకు వచ్చారు. ఈ డేటా మోడిస్ అని పిలిచే టెర్రా, అక్వా ఉపగ్రహాలపై ఉన్న నాసా సెన్సార్ నుండి సేకరించింది. అయితే, ఈ చిత్రాల్లో ప్రతి పిక్సెల్ 1 చదరపు కిలో మీటర్ల వైశాల్యాన్ని చూపిస్తుంది. ఈ ప్రకారం.. జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లోని సుమారు 222, 236 పిక్సెల్‌లను విశ్లేషించారు.సాధారణంగా చెట్లు ఎక్కువగా ఉండటం వల్ల సూర్య కిరణాలు శాశ్వత మంచుపై పడి, దాన్ని కరిగించకుండా రక్షిస్తాయి. అలాగే, భూకంపాల వంటి సహజ ప్రక్రియలను నియంత్రిస్తాయి. అ యితే, అభివృద్ధి పేరుతో భారీగా ఆనకట్టల నిర్మాణం, రోడ్లు వేయడం, కొండలను తొలు స్తూ టన్నెల్స్ నిర్మించడం, ఈ ప్రాంతంలో భారీగా పెరిగిన పర్యాటకం.. ముఖ్యంగా, 370 రద్దు తర్వాత పెరిగిన రియల్ ఎస్టేట్.. వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి ద్వారా పశ్చిమ హిమాలయాలు ప్రమాదంలో పడినట్లు తెలుస్తోంది. కశ్మీర్ నేలపై ఒత్తిడి పెరుగుతున్న కొద్దీ ఆ ప్రాంతంలోని శాశ్వత మంచు స్థిరత్వం ప్రశ్నార్థకంగా మారిందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఇక, సిక్కింలోని దక్షిణ లోనాక్ సరస్సు, అక్టోబర్ 2023లో ఇలాంటి పరిస్థి తులలోనే భారీ నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌ని ఎదుర్కొంది. సరస్సు చుట్టూ శాశ్వత మంచుతో నిండిన పదార్థంతో కూడిన మొరైన్‌లు ఉన్నాయి. కాలక్రమేణా, ఉష్ణోగ్రత హెచ్చుతగ్గులు క్షీణించిన ఈ శాశ్వత మంచు వల్ల కొండవాలు పూర్తిగా కూలిపోయింది. ఇలా శాశ్వత మంచు క్షీణత వల్ల భూగర్భ జలాలు, నది నీటి లభ్యత కూడా ప్రతికూల ప్రభావాలకు లోనయ్యే అవకాశం ఉంది. ఇక, రాతి హిమానీనదాల రూపంలో శాశ్వత మంచు, నది ప్రవాహానికి దోహదం చేస్తుంది.కొన్ని ప్రాంతా ల్లో అయితే, దాని క్షీణత నదుల మూల ప్రవా హాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. అయితే, భారతదేశంలో ఈ ప్రభావాలను ఖచ్చితంగా గుర్తించడానికి సమగ్ర అధ్యయనాలు ఇప్పటి వరకూ



జరగలేదు. కాబట్టి, ఈ విషయంపై ఖచ్చితమైన ప్రకటనలు ఇప్పుడప్పుడే చేయలేమన్నది పరిశోధకుల అభిప్రాయం. అయితే, ఒక్కటి మాత్రం స్పష్టంగా కనిపి స్తోంది. శాశ్వత మంచుకు వస్తున్న ఈ నష్టం వల్ల కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో నిర్మిస్తున్న మౌలిక సదుపాయాలకు కూడా ప్రమాదం పొంచి ఉందని తెలుస్తోంది. ఈ శాశ్వత మంచును పరిరక్షించడం కోసం ఇప్పటికే ప్లాన్ చేసిన రోడ్లను ఆపకపోయి నప్పటికీ.. భవిష్యత్‌లో ప్లాన్ చేసే నిర్మాణాలను శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో నిర్మించకపో వడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. అలాగే, పర్యావరణ పరంగా పెళుసుగా ఉండే ప్రాంతాల్లో స్థిరమైన నిర్మాణాలు చేపట్టకపోవడం మంచిదని అంటున్నారు. ఇక, జల విద్యుత్ విద్యుత్ ప్రాజెక్టుల వంటి భారీ ప్రాజె క్టులకు పర్యావరణ ప్రభావాలు ఎలా ఉంటా యనే అంచనాలు వేస్తున్నప్పటికీ.. అవి నాన్- ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌కి, ఇతర క్రయోస్పిరిక్ ప్రమాదాలను తెస్తాయా లేదా అనేది కూడా పరిశీలించాలనే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే, గతంలో జరిగిన పెద్ద విపత్తుల తర్వాతే ఈ శాశ్వత మంచు సంబంధిత ప్రమాదాల గురించి అవగాహన పెరిగింది. గతంలో, నాన్-ట్రివియల్ గ్లేషియల్ లేక్ అవుట్‌బర్స్ట్ ఫ్లడ్‌లు ప్రధానంగా నేపాల్‌లో సంభవించేవి. అయితే, కేదార్‌నాథ్ విపత్తు, దక్షిణ లోనాక్ సరస్సు విస్ఫోటనం, లడఖ్‌లో జరిగిన సంఘటనలు ఇప్పుడు మరింత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నాయి.రాబోయే ప్రమాదాన్ని తగ్గించడానికి.. పరిశోధకులు చెబు తున్న సూచనలు పాటించడం చాలా కీలకమని నిపుణులు అంటున్నారు. ముఖ్యంగా శాశ్వత మంచు ఉన్న ప్రదేశాల్లో దీన్ని తక్షణమే అమలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎందుకంటే, శాశ్వత మంచు అధికంగా ఉన్న ప్రాంతాలలోని ఇళ్లు.. పలు స్థాయిల్లో ప్రమాదం ఎదుర్కొనే అవకాశం ఉంది. లడఖ్‌లో, శాశ్వత మంచు ఉన్న నిటారైన కొండవాలుల్లో ఇళ్లు ఎక్కువగా ఉన్నాయి.వీటికి ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండొచ్చు. అలాగే, లడఖ్‌లోని మిలటరీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కూడా ప్రమాదంలో ఉన్నాయి. కాబ ట్టి, కశ్మీర్, లడఖ్‌లో ఇలాంటి పరిస్థితి ఏర్పడటం జాతీయ భద్రతకు కూడా ఆందోళనలను కలిగిస్తోంది. ఈ ప్రాంతంలో.. అనేక వ్యూహా త్మక రోడ్లు.. శాశ్వత మంచు మండలాల గుం డా వెళతాయి. అలాంటి చోట.. శాశ్వత మంచు కరిగిపోతే.. రోడ్లు కుంగిపోయి కనెక్టివి టీకి కూడా తీవ్రమైన అంతరాయాలు ఏర్పడతా యనడంలో సందేహం లేదు.ఈ డేటా లాగర్లు ఉపగ్రహ డేటాను క్రమపద్ధతిలో విశ్లేషించడం లో.. ఏవైనా మార్పులు ఉంటే వాటిని గుర్తించడంలో కూడా సహాయపడతాయి. శాశ్వత మంచును పర్యవేక్షించడంలో ఇవి మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందిస్తాయి. కాబట్టి, కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న జమ్మూ కశ్మీర్, లడఖ్ ప్రాంతాల్లో ప్రభుత్వం దీని దిశగా చర్యలు చేపట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోడానికి అవసరమైన ప్రణాళికల రూపకల్పన చేయాలని కూడా చెబుతున్నారు.

# దొంగలు ఎలా చోరీ చేశారు..

**కరీంనగర్, తెలంగాణ ముచ్చట్లు :**

దొంగలు రోజు రోజుకు తెలివి మీరిపోతున్నారు. చోరీలు చాలా జాగ్రత్తగా, తెలివిగా చేస్తున్నారు. దొంతతనాలు చేసేందుకు పక్కాగా ప్లాన్లు వేసుకోవటం చూస్తుంటే ఓరి మీద తెలివి పాడుగానూ అనిపిస్తుంటుంది. చేసేది.తప్పుడు పని కాబట్టి బయటికి అనరు కానీ.. కొన్ని చోరీలు చేసే విధానం, అమలు చేసే ప్లాన్లు, దొరకకుండా ఉండేందుకు తీసు కునే జాగ్రత్తలు చూస్తుంటే.. చాలా మందికి 'అబ్బ ఏం తెలివిరా నాయనా' అనిపి స్తుం టుంది. మరీ అలా అనిపించేది కాకపోయినా.. ఈ దొంగలు కూడా సావు తెలివితేటలే వాడారు ఈ చోరీలో కూడా. మరి వాళ్ల తెలివితేటలు ఏంటో తెలియాలంటే కరీంనగర్ జిల్లాలో జరిగి వైన్ షాప్ దొంగతనం గురించి తెలుసుకోవాల్సిందే. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూర్ క్రాస్ వద్ద దుర్గా వైన్స్‌లో దొంగతనం జరిగింది. ఎప్పటి లాగే ఉదయం సమయంలో దుకాణం తెరవగానే.. పైకప్పుగా వేసిన రేకులకు కత్తిరించి ఉండటం చూసి.. యజమాని షాక్ అయ్యాడు. చుట్టూ చూశాడు. దొంగతనం జరిగిందని గమనించాడు. దీంతో.. వెంటనే పోలీసులకు ఫోన్ చేసి.. అసలు విషయం చెప్పాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు..వైన్స్‌కు చేరుకున్నారు. చోరీ జరిగిన విధానాన్ని.. ఎంత సరుకు పోయిందన్న విషయాలు పరిశీలించా రు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా..దొంగలు ఎలా చోరీ చేశారు.. ఏమేం ఎత్తుకుపోయారు.. అసలు వాళ్లు ఎవరూ.. అన్న విషయాలు తెలుసుకునేందుకు విచారణ మొదలు పెట్టారు. ఈ క్రమంలోనే.. వైన్స్‌లో ఉన్న సీసీ కెమెరాల్లో రికార్డయిన దృశ్యాలు పరిశీలించే ప్రయత్నం చేశారు. కానీ.. దొరకకుండా ఉండేందుకు ఆ దొంగలు చేసిన పనికి పోలీసులు కూడా అవాక్కయ్యారు. ఎలాగూ.. ఈ మధ్య ఏ నేరం జరిగినా.. నిఘా నేత్రాలు నిమిషాల్లోనే నింది తులను పట్టిస్తున్నాయి. ఈ విషయాన్ని ముం దుగానే గుర్తించిన దొంగలు.. మొదట ఆ నిఘా నేత్రాల మీదే ఫోకస్ చేశారు.వైన్స్ షాపు లో ఉన్న సీసీ కెమెరాలను ధ్వంసం చేశారు. ధ్వంసం చేస్తే.. వాళ్ల చోరీ దృశ్యాలు మాత్రమే రికార్డవవు.. కానీ ధ్వంసానికి ముందు



వరకు రికార్డ్ చేస్తాయి కదా. ఈ లాజిక్‌ను కూడా పసిగట్టిన చోరులు.. కావాల్సిన మందుబాటిళ్లు, కౌంటర్‌లోని డబ్బుతో పాటు సీసీ కెమెరా ఫుటేజీ బాక్సులను కూడా ఎత్తుకెళ్లారు. అంతే కాదు.. పోతూ పోతూ ఇన్వర్టర్‌ను కూడా పూర్తిగా ధ్వంసం చేశారు. అయితే.. ఇంతా చేసిన దొంగలు ఎత్తుకెళ్లింది మాత్రం కేవలం రెండు బీర్ బాటిళ్లే కావడం అందరినీ ఆశ్చర్యపోయేలా చేసింది.ఇంతకూ ఎంత సరుకు ఎత్తుకెళ్లారని పోలీసులు ఆరా తీస్తే.. లోపల ఉన్న స్టాక్ మొత్తాన్ని పరిశీలించిన యజమాని షాక్ అ య్యాడు. గత రాత్రి షాప్ మూసేసేముందు రాసుకున్న లెక్కల ప్రకారం.. రెండే రెండు బీర్ బాటిళ్లు తక్కువ వస్తున్నట్టు గమనించి.. ఒకటికి రెండు సార్లు పరిశీలించి.. అదే విషయాన్ని పోలీసులకు తెలిపాడు. అయితే.. ఆ దొంగలు ఫోకస్ చేసింది మందుబాటిళ్లపై కాకుండా నగదు మీద కావటంతో.. కౌంటర్‌లో పెద్దగా డబ్బు లేకపోవటంతో..ఫ్రస్ట్రేషన్‌లో ఇలా చేసిన ట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

# మైనర్లకు శిక్షణనిస్తున్న.. మావోయిస్టులు

**ఖమ్మం, తెలంగాణ ముచ్చట్లు :**

ఆపరేషన్ కగార్‌తో కుదేలవుతున్న మావోయిస్టు పార్టీ ఇప్పుడు మైనర్‌లను రిక్రూట్మెంట్ చేసుకొని వారికి శిక్షణ ఇస్తూ వారి భవిష్యత్తును అంధకారంలోకి నేడుతున్నారని చతిస్-ఘడ్ పోలీ సులు వెల్లడించారు.తాజాగా రెండు రోజుల క్రితం జరిగిన ఎన్కౌంటర్లో మరణించిన మావోయిస్టు నేత వరంగల్‌కు చెందిన సుధాకర్ అలియాస్ సారయ్య వద్ద లభ్యమైన 4పేజీల తెలుగు లేఖలో ఈ విషయం వెల్లడైందని పోలీసులు వివరించారు.మాడ్ డివిజన్‌లోని ఇంద్రావతి మరో ప్రాంతం నుంచి 25 మందిని ఇంకో చోట నుంచి 130 మందిని రిక్రూట్మెంట్ చేశాం. జనతన సర్కార్ గ్రామ కమిటీలు స్క్రూటీని చేశాకే వారిని నియమించుకున్నాం, కొత్తగా నియమితులైన వారిలో 12-13 ఏళ్ల వారు 65 మంది, 14-17 ఏళ్ల వయసులో ఉన్నవారు 40 మంది ఉన్నారు. మిగతా 50 మంది వయసు 18-22 మధ్యలో ఉంది. వీరందరికీ ఐదు నెలలుపాటు శిక్షణ నిచ్చామని లేఖలో సారాం శం. సారయ్య ఆ లేఖను కేంద్ర కమిటీకి రాసి ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. అయితే ఈ లేఖ ఎప్పుడు రాశారనే దానిపై స్పష్టత లేదని తెలుస్తోంది. గతంలో కూడా బాలలను మావోయిస్టు పార్టీలో చేర్చుకొని శిక్షణతో పాటు వారికి ఆయు ధాలను



అందజేసి కరుడుగట్టిన మావోయిస్టులుగా తయారు చేశారని, వారిద్వారా మావోయిస్టు ప్రజా ఉద్యమం పేరుతో అజ్ఞాత దళాలను నెలకొల్పి వారిని పావుల్లా వాడుకొని వదిలేస్తున్నారని, విషయాన్ని ప్రజలు గమనించాలని పోలీసులు సూచిస్తున్నారు.

# చెక్ డాం నిర్మాణంలోటి ఏ సత్తన్న కృషి అభినందనియం

- ఎస్సీ, ఎస్టీ రైతుల బీడు భూములకు సాగునీరు
- నేరెళ్ల వంపులో ధాన్యపు రాసులు
- రూ: 4.59 లక్షల ఎన్ ఆర్ ఈజీఎస్ నిధులతో చెక్ డ్యామ్ నిర్మాణం
- పంటలు చేతికి రావడంతో టి ఎ సత్తన్న ను ఘనంగా సన్మానించిన రైతులు



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
గతంలో వాటర్ షెడ్‌లో పనిచేసిన అపార అనుభవం ఆయనది. సాగునీరు లేక ఇబ్బందులు పడుతున్న హరిజన గిరిజన రైతుల పంట పొలాలకు ఎలాగైనా సాగునీరు ఇవ్వాలని సంకల్పించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో టిఎగా పనిచేస్తున్న సత్యన్న దొడగుంటపల్లి చెరువు నుండి అలుగు పారి పెద్దమందడి చెరువులోకి వస్తున్న సాగునీటికి నేరెళ్ల వంపు సమీపంలో చిన్న చెక్ డ్యామ్ ను నిర్మించడం వల్ల దాదాపు 70 మందికి రైతులకు చెందిన చెందిన పెద్దమందడి. దొడగుంటపల్లి గ్రామాలకు చెందిన రైతులకు 30 ఎకరాల బీడు భూములకు సాగునీరు వసతి ఏర్పడింది. వంపు సమీపంలో బోర్ల కింద సాగు చేస్తున్న మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగుకు నోచుకున్నాయి... గతంలో ఇక్కడి రైతులు ఇసుక సంచులతో నీటిని నిలిపే ప్రయత్నం చేసినప్పటికీ రైతుల ప్రయత్నాలు ఫలించకపోవడంతో ఎన్ఆర్ఈజీఎస్‌లో పెద్దమందడి టిఏకంఈసి (టెక్నికల్ కం అసిస్టెంట్. ఇంజనీరింగ్ కన్సల్టెంట్)గా పనిచేస్తున్న కె సత్తన్న దృష్టికి రైతులు తీసుకెళ్లగా తక్షణమే స్పందించిన ఆయన అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి 4 లక్షల 59 వేల రూపాయల నిధులతో నేరెళ్ల వంపులో చెక్ డ్యామ్‌ను నిర్మించారు . గత ఏడాది నిర్మించిన ఈ చెక్ డాం వల్ల దాదాపు 30 ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేశారు.

అలాగే నేరెళ్ల పంపు సమీపంలోని వ్యవసాయ బోరు బావుల లో భూగర్భ జలాలు వృద్ధి చెంది మరో 30 ఎకరాలు పరోక్షంగా సాగుకు నోచుకున్నా యి. టిఏ సత్యన్నా కృషివల్లే ఇదంతా సాధ్య మైందని భావించిన రైతులు నేరెళ్ల వంపు దగ్గరకు సత్యన్నను తీసుకెళ్లి చెక్ డాంలో నిలిచిన సాగునీటిని చూపిం చారు. అలాగే ఆయనను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి సత్యన్నకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఉప యోగ పడే పను లను అధికారులు చేయడం వల్ల ప్రజలు రైతులు అధికారులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటారు అని దానికి సత్తన్న పనితీరు ఆయన సన్మానం ఒక ఉదా హరణగా చెప్పుకోవచ్చు.. అయితే ఇటీవలే సత్యన్నా పెద్దమందడి మండలం నుండి ఖిల్లా గణ పురం మండలానికి టిఏ.కం ఈసిగా బదిలీ అయ్యారు..



## ఆ తేదీలోగా ఎల్ఆర్ఎస్
# చెల్లిస్తే రాయితీ

- మున్సిపల్ కమీషనర్ నరసింహ!
- మార్చి31 వరకు ఎల్ఆర్ఎస్.. ఫీజు చెల్లిస్తే 25 శాతం రాయితీ!
- 150మంది ద్వారా కోటి ఇరవై లక్షలు జమ!

**సత్తుపల్లి,ఆర్‌సి,తెలంగాణ ముచ్చట్లు:**
లేఅవుట్ల క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) అమల్లో భాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే వీలు కల్పించింది. ఎల్?ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇవ్వనుంది. 2020 సంవత్సరంలో లే అవుట్ రెగ్యులైజేషన్ కు వెయ్యి రూపాయలు చెల్లించి ఎదురు చూస్తున్న ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. 25శాతం రాయితీ తో లే అవుట్ రెగ్యులైజేషన్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని ఖమ్మంజిల్లా సత్తుపల్లి పట్టణ మున్సిపల్ కమీషనర్ నరసింహ శుక్రవారం మీడియాకు తెలిపారు.మార్చి 31 చివరి గడువని హర్యాప్ ప్రజలారా అని కమీషనర్ అన్నారు.మొత్తంగా నాడు పురపాలక సంఘం పరిధిలో 2240 మంది దరఖాస్తు చేసుకున్నారని నరసింహ తెలిపారు.కేవలం 150 మంది మాత్రమే ఎల్.ఆర్.ఎస్. చేసుకున్నారని అన్నారు.150 మంది ద్వారా శుక్రవారం నాటికి కోటి ఇరవై లక్షల రూపాయలు ప్రభుత్వ ఖజానా కు జమ అయిందని తెలిపారు.

## ఢిల్లీలో..రైల్వే బోర్డు చైర్మన్‌ను కలిసిన
# ఖమ్మం ఎంపీ



- డోర్నకల్- మిర్యాలగూడ,గద్వాల అలైన్మెంట్ పై చర్చ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి రైల్వే బోర్డు చైర్మన్ సతీష్ కుమార్ ను శుక్రవారం దేశ రాజధాని ఢిల్లీలో కలిశారు. ఈ సందర్భంగా..డోర్నకల్ మిర్యాలగూడ, డోర్నకల్ గద్వాల రైల్వే లైన్ అలైన్మెంట్ గురించి చర్చించారు. ఖమ్మం ఎంపీ గారు.. వివరించిన తీరును బట్టి.. రైల్వే బోర్డు చైర్మన్ సానుకూలంగా స్పందించారు. ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సూచించిన అంశాలను కచ్చితంగా పరిశీలనలో ఉంచుకుంటామని ఈ సందర్భంగా అభయమిచ్చారు.

## బాల్య దశ నుండి విద్యార్ధులకు జీవన నైపుణ్యాలు నేర్పించాలి.

- విశ్రాంత మండల విద్యాధికారి అంజయ్య.

**సంగారెడ్డి బ్యూరో తెలంగాణ ముచ్చట్లు.**
సదాశివపేట మండలంలోని పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు గణితం విశ్రాంత మండల విద్యాధికారి డి.అంజయ్య విద్యార్థులకు విద్య బోధన చేశారు. విద్యార్థులకు బాల్య నుండి జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ అలవాటు చేసి విద్యార్థులు ఆచరించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు చిన్న కుటుంబాలతో సమయం లేకుండా గడుపుతున్నారని అవిద్యార్థులకున్నారు. విద్యార్థులకు నైతిక విలువలు జీవన నైపుణ్యాలు నేర్పించే బాధ్యత ఉపాధ్యాయులు తీసుకోవాలి. శుక్రవారం పెద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలో తెలుగు గణితం విషయాల్లో విద్యార్థులు చాలా మెరుగుగా ఉన్నారు. వీటికి కృషిచేసిన ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను డి అంజయ్య అభినందించారు. సమయం లభించినప్పుడల్లా విద్యార్థులతో కొంత సమయం కేటాయించి



వారి భవిష్యత్తు కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. విద్యార్థులతో గడిపిన సమయం చాలా ఆనందంగా, సంతోషంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి నాయక్, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సుజాత, ప్రసన్న, సిఆర్పి రాజేష్ పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక రంజాన్

- అన్ని మతాలను సమానంగా గౌరవించాలి
- ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**వనపర్తి తెలంగాణ ముచ్చట్లు**
వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలోనీ మసీద్ ఈ బిలాల్ మసీదులో వెల్టూర్ పెద్ద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఎమ్మెల్యే మేఘా రెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, భారతదేశ సంస్కృతిలో ఎన్నో ఏళ్లుగా హిందువులు, ముస్లింలు కలిసి ఉంటారని, ఒకరినొకరు గౌరవించుకుంటు ఆచార, సంప్రదాయాలను గౌరవించుకుంటారని తెలిపారు. దేశంలో అన్ని మతాలను సమానంగా గౌరవించాలని, ముస్లిం సోదరులతో కలిసి ఇఫ్తార్ విందులో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని ఆయన అన్నారు. రంజాన్ పండుగను ముస్లిం సోదరులు సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ముస్లిం సోదరులందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, బాల చంద్రయ్య, పెద్ద శ్రీనివాస్ రెడ్డి, డిఎస్ మహేష్ డి.రమేష్, డీలర్ విజయకుమార్, ఉప్పరి రామచంద్రయ్య, కుర్వ బాలుచంద్రయ్య, పట్నం సత్యన్న , గుండెల ఆంజనేయులు, పి. మల్లికార్జున్, జిఎల్. మహేశ్వర్ రెడ్డి, కావలి రాజు, దిండు రవి, డీలర్ శ్రీను, దిండు వివేక్ సాగర్, గ్రామ వడ్డెర సంఘము అధ్యక్షుడు వడ్డె శేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, కుమ్మరి కొండన్న, ముద్దాంగ్లా మన్యం, ముస్లిం సోదరులు హాఫీస్ సాబు, రుక్మద్దిన్, లాలు, సాధిక్ ,షాపుద్దీన్, ఎండీ.నజ్జు, గ్రామస్తులు పాల్గొన్నారు.





## ఏఐసీసీ డ్రాఫ్టింగ్ కమిటీ సమావేశానికి హాజరైన డిప్యూటీ సీఎం



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఏప్రిల్8,9 తేదీల్లో గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఏఐసిసి కీలక సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో కాంగ్రెస్ పార్టీ భవిష్యత్తు వ్యూహాలు, విధానాలు,రాజకీయ నిర్ణయాలు రూపొందించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ కీలక పాత్ర పోషించనుంది. 15 మంది సభ్యులతో కూడిన డ్రాఫ్టింగ్ కమిటీని ఈనెల 24న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, జనరల్ సెక్రెటరీ కేజీ వేణుగోపాల్ ప్రకటించారు. డ్రాఫ్టింగ్ కమిటీ మొదటి సమావేశం శుక్రవారం సాయంత్రం న్యూఢిల్లీ అక్బర్ రోడ్‌లోని ఏసిసి కార్యాలయంలో జరగగా డిప్యూటీ సీఎం హాజరయ్యారు. కీలక కమిటీలో పార్టీ పట్ల నిబద్ధత, రాజకీయ నైపుణ్యం, అనుభవం, ఉన్నత విద్యావంతుడైన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మల్లుకు స్థానం కల్పించారు. ఏప్రిల్ 8న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం జరగనుంది, ఆ తర్వాత ఏప్రిల్ 9న ఏఐసీసీ ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశాలు గత ఏడాది డిసెంబర్‌లో కర్ణాటకలోని బెలగావిలో జరిగిన "నవ సత్యాగ్రహం" సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఉంటాయని ఏసిసి కార్యదర్శి కేసి వేణుగోపాల్ ఇప్పటికే వెల్లడించారు. ఈ సమావేశాల్లో పార్టీ రాజకీయ మ్యానిఫెస్టో, సంస్థాగత మార్పులు, రాబోయే ఎన్నికలకు సంబంధించిన వ్యూహాలను డ్రాఫ్టింగ్ కమిటీలో చర్చించనున్నారు. 2023లో తెలం గాణ శాసనసభ ఎన్నికల్లో నాటి సీఎల్పీ నేతగా కాంగ్రెస్ అధికారంలోకి రావడంలో భట్టి విక్రమార్క పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ద్వారా కీలక పాత్ర పోషించారు. జారండ్ 2024 శాసనసభ ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించడంలో ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కమల్లు కీలక పాత్ర పోషించారు.



## ఉపాధి హామీ పని కూలీలకు ఓఆర్ఎస్
# ప్యాకెట్లు మంచినీళ్లు పంపిణీ

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
చింతకాని మండల పరిధిలో నేరడ గ్రామంలో ఉపాధి కూలీలకు ప్రతిరోజు చల్లటి మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్ మరియు టెంట్లు కల్పించాలని చింతకాని మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు పెరిక ప్రభాకర్ డిమాండ్ చేసిన వెంటనే శుక్రవారం గ్రామ సెక్రెటరీ ఫీల్డ్ అసిస్టెంట్ చల్లని మంచినీరు ఓఆర్ఎస్ ప్యాకెట్ పంపిణీ చేశారు గ్రామ సెక్రెటరీ మాట్లాడుతూ కూలీలకి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని ఈ ఏడాది పెరుగుతున్న ఎండలకు సమయపాలన పాటించాలని ఉపాధి హామీ కూలీలకి ఇచ్చిన కొలతలు ప్రకారం పని చేయాలని కనీసం 300 రూపాయలు తాగకుండా చూసుకుంటామని కూలీలకు హామీ ఇచ్చారు గ్రామపంచాయతీ తరపున అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ గొర్రెముచ్చు శ్రీనివాస్, పెరిక ప్రభాకర్, కోట ఉసేన్, గుత్తికొండ ముత్తయ్య, మనం నాగయ్య, పగిళ్లపల్లి నారాయణ, చెవుల లింగ బాబు కూలీలు పాల్గొన్నారు.

## రూ.3లక్షల పీఎంఎన్ఆర్ఎఫ్
# ఆర్థిక సాయం మంజూరు

- క్యాంపు కార్యాలయంలో పత్రం అందజేసిన కాంగ్రెస్ జిల్లా నేత కొప్పుల చంద్రశేఖర్

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**



తీవ్ర అనారోగ్య సమస్యతో బాధపడుతున్న మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం మీనవోలు గ్రామానికి చెందిన రామిశెట్టి పూజిత బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్స కోసం ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి సిఫారసుతో ప్రధాన మంత్రి జాతీయ సహాయ నిధి(పీఎం ఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 3 లక్షలు మంజూరయ్యాయి. ఈ మేరకు ఆ మంజూరు పత్రాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం..పూజిత తండ్రికి అందజేశారు. ఈ సందర్భంగా కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. మధిర నియోజకవర్గ నేత డాక్టర్ కోటా రాంబాబు విజ్ఞప్తి మేరకు ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకొని.. తమిళనాడు రాష్ట్రంలోని సీఎంసీ హాస్పిటల్‌లో బోన్ మారో ట్రాన్స్ ప్లాంట్ శస్త్ర చికిత్స నిర్వహించేందుకు ఈ మేరకు ఆర్థిక సాయం మంజూరు చేయించారని తెలిపారు. ఆమె శస్త్ర చికిత్స విజయవంతం కావాలని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. బాధితురాలి కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. అత్యవసర వైద్య చికిత్స కోసం ఆర్థిక సాయం మంజూరు చేయించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రూప్ -2 ర్యాంకర్‌ను
# సన్మానించిన ఎమ్మెల్యే



**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**
పెబ్బేరు మండల కేంద్రానికి చెందిన అజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్ 2 పరీక్షలలో సత్తా చాటడంతో శుక్రవారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి శాలువాలతో సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉన్నత చదువులు చదివే ప్రతి విద్యార్థికి మంచి గుర్తింపు ఉంటుందని, జోనల్ టాపర్, రాష్ట్ర 17వ ర్యాంకు సాధించిన అజయ్ కుమార్ రెడ్డి ప్రతి ఒక్కరికి ఆదర్శవంతంగా నిలిచాడని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పాస్టర్ ప్రవీణ్ పగడాలకు
# కొవ్వొత్తులతో సంతాపం

**తెలంగాణ ముచ్చట్లు ( నూగురు) వెంకటాపురం ములుగు జిల్లా**



వెంకటాపురం మండలంలోని సెంటినరీ మెథటిస్ట్ చర్చ్ పాస్టర్ పి. బాలరాజు ఆధ్వర్యంలో నిన్నటి దినమున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చనిపోయినటువంటి క్రైస్తవ మత బోధకులు పాస్టర్ ప్రవీణ్ పగడాల ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ చర్చిలోని ప్రత్యేక ప్రార్థనలు చేసి కొవ్వొత్తుల వెలిగించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ బాలరాజ్, సంఘ పెద్దలు, క్రైస్తవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన 'పామాయిల్ ఫ్యాక్టరీ' శంకుస్థాపన!

**- సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్‌లో కాంగ్రెస్ నాయకులు సమావేశం!**

**సత్తుపల్లి,తెలంగాణ ముచ్చట్లు:**
సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి క్యాంప్ ఆఫీస్‌లో సత్తుపల్లి,వేంసూరు,పెనుబల్లి, కల్లూరు, తల్లాడ ముఖ్య కాంగ్రెస్ నాయకులు సమావేశం అయ్యారు.వేంసూరు మండలం,కల్లూరు గూడెం గ్రామంలో 30-03-2025 అనగా ఆదివారం సాయంత్రం 04:00 గంటలకు నూతన "పామాయిల్ ఫ్యాక్టరీ" శంకుస్థాపన కార్యక్రమాన్ని సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,రైతు సోదరులు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ముందుగా ఆదివారం నాడు మధ్యాహ్నం 3:00 గంటలకు వేంసూరు మండలంలోని మర్లపాడు గ్రామ రింగ్ సెంటర్ నుండి "భారీ ర్యాలీ"గా కల్లూరు గూడెం లోని పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపనకు బయలుదేరడం జరుగుతుందని, ఈ శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర మంత్రులు, ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కృషి,సహకారంతో మన సత్తుపల్లి నియోజకవర్గానికి సుమారు 450 కోట్ల రూపాయలుతో కల్లూరు మండలం, చెన్నూరు గ్రామం లో " ఇంటిగ్రేటెడ్ స్కూల్ " మరియు వేంసూరు మండలంలో కల్లూరు గూడెం గ్రామంలో పామాయిల్ ఫ్యాక్టరీ ఈ రెండు ప్రాజెక్టులు మన సత్తుపల్లి నియోజకవర్గానికి అందించినందుకు ఎంతో గర్వంగా సంతోషంగా ఉంది అని అన్నారు.అంతే కాకుండా త్వరలో సత్తుపల్లి నియోజకవర్గంలో నూతన ఐటిఐ కాలేజ్, నర్సింగ్ కాలేజ్,పాలిటెక్నిక్ కాలేజ్ కూడా నిర్మించడం జరుగుతుంది. సత్తుపల్లి నియోజకవర్గంలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణం పట్ల వేంసూరు మండలంలో రైతులు మాత్రమే కాకుండా సత్తుపల్లి నియోజకవర్గంలో రైతులందరూ సంతోషంగా ఉండటం పట్ల రైతులు తరుపున వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మలకి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ మట్టా దయానంద్.నూతన ఇంటికేటెడ్ స్కూల్ అందించినందుకు ఉప ముఖ్యమంత్రులు బట్టి విక్రమార్కకి,పొంగిలేటి శ్రీనివాసరెడ్డి కి ప్రత్యేక అభినందనలు తెలిపిన డాక్టర్ దయానంద్. రాజీవ్ యువ వికాస్ ద్వారా అర్హులు గల యువతలందరికీ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనారిటీ యువతకు సబ్సిడీ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందించడం ద్వారా యువతకు ఎంతో సహాయం అందుతుందని, తద్వారా వారి కాళ్ళ మీద వాళ్లు స్వయం శక్తితో నిలబడగలరని తెలియజేశారు.ఏఐసీసీ పిలుపుమేరకు జై బాబు,జై భీమ్,జై సంవిధన్ నినాదంతో గ్రామ గ్రామాన పట్టణాల్లో మహాత్మా గాంధీ,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను వారు అందించిన హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లి కార్యక్రమం మనందరం చేపట్టాలని తెలియజేశారు.రేపు తల్లాడ మం డలంలోని, బిల్లీపాడు గ్రామంలో తల్లాడ మండలం సీనియర్ నాయకులు కీ "శే "లు జక్కంపూడి కృష్ణమూర్తి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, సత్తుపల్లి నియో జకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి పాల్గొంటారు అని తెలియజేసారు. కావున ఈ కార్యక్రమాలకి సత్తుపల్లి నియోజకవర్గ ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, ఐదు మండలాల రైతు సోదరులు, కల్లూరుగూడెం గ్రామ రైతులు, గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని తెలియజేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.








# వేసవి దృష్ట్యా ప్రభుత్వం యాక్షన్ ప్లాన్..!

మొదటి పేజీ తరువాయి
ప్రత్యామ్నాయ ఏర్పాట్లను సిద్ధం చేసుకోవాలని చెప్పారు. స్థానికంగా నీటి వనరులు అందుబాటులో ఉన్నచోట బోర్ వెల్స్‌ను హైర్ చేసుకోవాలని సూచించారు. గత పదేళ్లలో వేల సంఖ్యలో బోర్లను పట్టించుకోలేదని అన్నారు. తాము వాటన్నిటిని మరమ్మతులు చేసి సిద్ధంగా ఉంచామని చెప్పారు. మిషన్ భగీరథ వ్యవస్థ ఏర్పాటు గాని గ్రామాలను ప్రత్యేకంగా పరిగణించాలని అన్నారు. కొందరు తమ వీధుల్లో బోర్లు వేయించుకునేందుకు తాగునీటి సమస్యలు ఉన్న ట్లుగా చెబుతున్నారన్నారు. తాగునీటి సరఫరాకు అవసరమైనంత నీటి నిల్వలు ఉన్నాయని తెలిపారు. కొత్త బోర్ల వైపు వెళ్లకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎమ్మెల్యేలతో కలిసి మిషన్ భగీరథ అధికారులు సమావేశం కావాలని అన్నారు. వారి అభిప్రా సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి ...

# ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేసే విధంగా చర్యలు..



**-రైతులకు ప్రత్యామ్నాయంగా అదనపు ఆదాయ మార్గాలు అన్వేషించాలి**
**-ప్యాక్స్ సభ్యత్వం యాక్టివ్ గా ఉండేలా చర్యలు**
**-జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు ఆశించిన రీతిలో పని చేయడం లేదని అన్నారు. రైతులకు సరైన సమయంలో తక్కువ వడ్డీతో పెట్టుబడి అందించడం, రైతుల నుంచి డిపాజిట్ సేకరణ జరగాలని అన్నారు. ప్యాక్స్‌లో ఉన్న సభ్యులు యాక్టివ్‌గా ఉండేలా చూడాలని అన్నారు. ప్యాక్స్ రైతులకు ఉపయోగపడే నూతన కార్యక్రమాలను చేపట్టేలా ప్రణాళిక చేయాలని అన్నారు. జిల్లాలో ఎన్ని ప్యాక్స్ సరిగ్గా పని చేస్తున్నాయో వివరాలు సేకరించి రిపోర్ట్ అందించాలని అన్నారు.ప్యాక్స్ ద్వారా రైతులకు నూతన సాగు పద్ధతులు, ఫిష్ ఫార్మింగ్, ఫిష్ పాండ్స్, ప్రత్యామ్నాయ పంటల సాగు వంటి అంశాల పై అవగాహన కల్పించేందుకు సమావేశాల నిర్వహణ షెడ్యూల్ తయారు చేయాలని అన్నారు. సింగరేణి మండలంలో కోతుల బాధ అధికంగా ఉందని, వీటి పరిష్కారానికి రైతులు ఎటువంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై స్టడీ చేయాలని అన్నారు.రైతులకు ఇతర ఆదాయ మార్గాలు ఎలా కల్పించాలి అనే అంశంపై కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి ప్రణాళికాబద్ధంగా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. పశు సంవర్ధక, మత్స్య శాఖ ద్వారా రైతులకు ప్రత్యామ్నాయంగా ఆదాయం లభించేలా పథకాలను రూపొందించాలని అన్నారు. రెగ్యులర్‌గా ప్యాక్స్ సమావేశాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు క్రింద 3 ప్యాక్స్ ద్వారా వ్యాపార యూనిట్ల గ్రౌండింగ్‌కు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రైతుల ఉత్పత్తి మార్కెటింగ్ సౌకర్యం కల్పించే అంశంలో కూడా ప్యాక్స్ పని చేయాలని అన్నారు. ప్యాక్స్ లోని యాక్టివ్ సభ్యులను తీసుకొని ఎఫ్.పి.ఓ. ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ ఎల్. సుజిత్ కుమార్, జిల్లా కో ఏ ఆపరేటివ్ అధికారి జి. గంగాధర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జి. శివ ప్రసాద్, ఏడి. డాక్టర్ కే. శ్రీరమణి, డిసిసిబి సిఈఓ ఎన్‌వి ఆదిత్య,పాల్గొన్నారు.

# రిటైర్డ్ అధికారులకు షాక్..!

మొదటి పేజీ తరువాయి
సంబంధిత అధికారి నుంచి తాజా ఉత్తర్వులను పొందవలసి ఉంటుంది. ఈ విషయంలో, డిప్యుటేషన్‌పై లేదా కాంట్రాక్ట్ లేదా సోర్సింగ్ ప్రాతిపదికన నియమించిన 177 మంది అధికారులను సర్వీసుల నుంచి తొలగించారు.వీరిలో హెచ్ఎండీఏలో పనిచేస్తున్న 63 మంది రిటైర్డ్ అధికారులు, జీహెచ్ఎంసీ నుంచి 45 మంది ఉన్నారు. ఇప్పటికీ రిటైర్డ్ అధికారులు లేదా ఉద్యోగుల సర్వీసులు అవసరమయ్యే విభాగాలు సంబంధిత అధికారి నుంచి అనుమతిని పొందాల్సి ఉంటుంది.

# రోడ్డున పడ్డ 300 ప్లాట్ ఓనర్లు!

**రంగారెడ్డి, తెలంగాణ ముచ్చట్లు :**
రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల మున్సిపాలిటీ పరిధిలోని కమ్మ గుడా రెవెన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 241,242,244, 45 లో ఉన్న గుండ్ల రాజమ్మకు చెందిన సుమారు 60 ఎకరాల భూమి గత కొన్ని సంవత్సరాలుగా కోర్టు కేస్‌లో వుంది. కేసు పెండింగ్లో ఉండగానే కొంతమంది ఈ ల్యాండ్లో వెంచర్లు చేసి అమాయక ప్రజలకు అమ్మారు. దీనితో ఇప్పుడు కోర్టు 10 ఎకరాల తొమ్మిది గంటలకు ఫైనల్ డిక్రి ఆర్డర్ ఇచ్చింది. ,దీనితో సదరు భూమిలో ఉన్న సుమారు 300 మంది ప్లాట్లు కొనుగోలు చేసిన యజమానులు రోడ్డున పడ్డారు. కోర్టు ఆర్డర్‌తో 10 ఎకరాలలో ఉన్న ప్రీకాస్ట్ మరియు చిన్న చిన్న నిర్మాణాలను పూర్తిగా కూల్చి వేశారు ఆర్డర్ పొందిన భూ యజమానులు. ఐతే గత కొన్ని సంవత్సరాలుగా ఇక్కడ ప్లాట్లు కొనకూడదు అమ్మకూడదు అంటూ పలుమార్లు హెచ్చరించినప్పటికిని కొంతమంది బ్రోకర్లు మాయ మాటలు చెప్పి అమాయక ప్రజలను తక్కువ ధర ఆశ చూపించి వాళ్ళని మోసం చేశారని వారు అంటున్నారు. ప్రస్తుతం మాకు వచ్చిన కోర్టు ఆర్డర్ ప్రకారం మా ల్యాండ్ లో ఉన్న ఇల్లు కట్టుకున్న వారిని వదిలేసి మిగిలిన మిగతా ల్యాండ్ మాత్రం స్వాధీనం చేసుకుంటామని అన్నారు. కోర్టు ఆర్డర్ ప్రకారం మా భూమి మేము స్వాధీనం చేసుకుంటున్నట్లు సదరు భూ యజమానులు తెలిపారు...

# రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీక...





**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం బ్యూరో,తెలంగాణ ముచ్చట్లు:**
పవిత్రమైన రంజాన్ పండుగ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం నగరంలోని సీక్వెల్ ఫంక్షన్ హాల్ లో పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, రంజాన్ వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని ముస్లిం మత పెద్దలను కోరారు. కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వం అధికారంలో వచ్చాక రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. హిందువులు సైతం రంజాన్ వేడుకల్లో పాల్గొనడం అభినందనీయమని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ఎటువంటి భేదాలు లేకుండా ప్రజలంతా కలిసి, మెలిసి ఉంటారని, భవిష్యత్తులో కూడా సోదర భావంతో అందరం కలిసి జీవించాలని అన్నారు. నూతన షాదీఖానా మత పెద్దల అభీష్టానం మేరకే నిర్మిస్తామని అన్నారు.



ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఖర్జూర పండును స్వయంగా తినిపించారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ముస్లిం మత పెద్దలు శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. బి. పురంధర్, ముస్లిం మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలి

**-నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలి**
**-6 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
సీనియర్ ఉద్యోగుల అనుభవాలను యువ ఉద్యోగులకు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి మార్చి నెలలో పదవి విరమణ పొందుతున్న 6 మంది సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన ప్రస్థానం కార్యక్రమంలో పాల్గొన్నారు.మార్చి నెలలో జిల్లా వైద్యారోగ్య శాఖ పరిధిలో కొణిజెర్ల ఎం.పి.హెచ్.ఎస్. వద్ద ఫార్మాసిస్టుగా పని చేస్తున్న ఎం. మల్లిఖార్జున రావు, సర్వే ల్యాండ్ రికార్డ్ డిఎంయూ కార్యాలయంలో డిప్యూటి ఐఓఎస్‌గా పని చేస్తున్న డి. బాలాజి, ఈఈ ఆర్అండ్‌బీగా పని చేస్తున్న ఎం. బాల హేమలత, తిరుమలాయపాలెం మండల తహసిల్దార్‌గా పని చేస్తున్న పి. రామకృష్ణ, డిఆర్డిఏలో ఈఓ డ్వాక్రాగా పని చేస్తున్న ఎన్. సత్యవతి, ఖమ్మం ఎస్సీ బాలికల హాస్టల్లో కుక్‌గా పని చేస్తున్న సిహెచ్. రాధ పదవి విరమణ పొందు తున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పదవి విరమణ పొందుతున్న ఉద్యోగుల ప్రస్థానం వివరాలను ఆరా తీశారు. ఉద్యోగం రాక ముందు ఏం చేశారు, ఉద్యోగం ఎలా వచ్చింది? ఎక్కడెక్కడ ఉద్యోగం చేశారు, విధి నిర్వహణలో సాధించిన ఘనతలు, మంచి జ్ఞాపకాలు, కుటుంబ నేపథ్యం, తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు.నేడు పదవి విరమణ పొందుతున్న ఆరు మంది సిబ్బందిలో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులతో గత 8 నెలలుగా దగ్గర ఉండి పని చేసే అవకాశం తనకు లభించిందని కలెక్టర్ తెలిపారు. పదవి విరమణ పొందుతున్న ప్రతి ఉద్యోగి గత 25 నుంచి 30 సంవత్సరాలుగా ప్రభుత్వం ద్వారా ప్రజలకు సేవలు అందించారని, నిర్విరామంగా పని చేసిన ప్రతి ఒక్కరికి కలెక్టర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రతి ఉద్యోగికి పదవి విరమణ లభిస్తుందని, ప్రస్తుతం పరిపాలనలో మనకు గట్టి పునాది ఉందంటే, మన పూర్వీకులు చేసిన కష్ట ఫలితమని అన్నారు. ప్రతి నెలా పదవి విరమణ పొందే సిబ్బందికి మన జిల్లాలో ఘనంగా వీడ్కోలు పలకడంతో పాటు వారి అనుభవాలను ముందు తరాల సిబ్బందికి అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. అధికారులు కాలానుగుణంగా మార్పు చెందాలని అన్నారు. ఒకప్పుడు అధికారులకు మాత్రమే తెలిసిన ప్రభుత్వ కార్యక్రమాల నిబంధనలు, పరిజ్ఞానం నేడు



అందరికి అందుబాటులోకి వచ్చిందని అన్నారు. నిష్పక్షపాతంగా పని చేయడం అధికారుల దృక్పథం కావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు పదవి విరమణ పొందుతున్న వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో అరుణ, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, రిటైర్మెంట్





పొందే ఉద్యోగుల కుటుంబ సభ్యులు,పాల్గొన్నారు. యాలకు అనుగుణంగా నీటి సరఫరాపై చర్యలు తీసు కోవాలని మంత్రి సీతక్క ఆదేశించారు.

# విద్యతోనే మనకు అస్తిత్వం సాధ్యం...

-ప్రతిరోజు విద్యార్థులు పుస్తకాలు చదవడం అలవర్చుకోవాలి
-టీచర్లు, తల్లిదండ్రులను ఎల్లప్పుడూ గౌరవించాలి
-జవహర్ నవోదయ విద్యాలయం వార్షిక దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
విద్యతోనే మనకు అస్తిత్వం లభిస్తుందని, మన జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కూసుమంచి మండలం పాలేరు లోని జవహర్ నవోదయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ అందరికీ విద్య అందించేందుకు మన దేశంలో సుదీర్ఘ పోరాటాలు జరిగాయని, గతంలో రాజుల కొడుకులకు, ప్రముఖులకు మాత్రమే చదువుకునే అవకాశం ఉండేదని తెలిపారు. చదువు లేకపోతే మన అస్తిత్వం కోల్పోతామని, ప్రతి చిన్న అంశంలో ఇతరులపై ఆధారపడి జీవించాల్సి ఉంటుందని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1950 నుండి అందరికీ సమానంగా చదువు దక్కాలనే లక్ష్యంతో భారత ప్రభుత్వం ఆలోచన చేపట్టిందని అన్నారు. మన జీవన ప్రమాణాలు పెంచుకునేందుకు విద్య తప్పనిసరి అని కలెక్టర్ అన్నారు. ప్రస్తుతం మనం బాగా చదువుకుంటే భవిష్యత్తులో మన అమ్మా, నాన్నలను బాగా చూసుకోవచ్చని అన్నారు. గతంలో తల్లిదండ్రులకు వివిధ కారణాల వల్ల చదువుకునే అవకాశం లభించలేదని, ప్రస్తుతం మనకు నవోదయ పాఠశాల వంటి అద్భుతమైన చోట చదువుకునే అవకాశం వచ్చిందని, దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. విద్యార్థులు వారి అమ్మా నాన్నలకు, టీచర్లకు అత్యధికంగా గౌరవం ఇవ్వాలని కలెక్టర్ తెలిపారు. మనకు విద్యాబుద్ధులు అందించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ టీచర్లు బోధిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. తల్లిదండ్రులకు ఆరోగ్యం బాగా లేకపోయినా పిల్లల కోసం పని చేస్తారని, మనం ఏం చేసినా వారి రుణం తీర్చు కోలేమని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా పుస్తకాలు చదివే అలవాటు అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతి రోజు ఒక గంట సమయం పుస్తకాలు చదివేందుకు కేటాయించాలని, పరీక్షల కోసం కాకుండా విజ్ఞానం కోసం చదవాలని కలెక్టర్ తెలిపారు. ఫోన్లతో గడిపే సమయాన్ని పూర్తిగా తగ్గించుకోవాలని , సామాజిక మాధ్యమాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. మనం రెగ్యులర్‌గా చదవడం అలవర్చు కుంటే క్రమశిక్షణ, మంచి ప్రవర్తన ఏర్పడుతుందని అన్నారు. కఠినమైన ప్రవేశ పరీక్షకు ఉత్తీర్ణత సాధించి నవోదయ విద్యాలయాల్లో సీటు సాధించారని అన్నారు. మనకు లభించిన అవకాశం ద్వారా మరో నలుగురికి ఎలా సహాయపడాలి అనే ఆలోచన చేయాలని, ఇతరులను ఎప్పుడు చిన్నచూపు చూడవద్దని కలెక్టర్ తెలిపారు. జీవితంలో మన లక్ష్యాలను సాధించిన తర్వాత సమాజంలో మరో నలుగురు అభివృద్ధి చెందేందుకు మనమంతా సహకారం అందించాలని, ఇతరులకు సహాయం చేయడంలో వచ్చే సంతృప్తి మనం ఎంత ఎత్తుకు ఎదిగిన దక్కదని కలెక్టర్ తెలిపారు. మనం జీవితం ఎలా గడిపాం అనే దానిపై చరిత్రలో మనకు స్థానం లభిస్తుందని అన్నారు.

పాఠశాలలో స్నేహితులు ఒకరికి మరొకరు చదువులో సహాయం చేసుకోవాలని, ఒకరు బలహీనంగా ఉన్న పాఠ్యాంశాలను మరొకరు బోధించాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి పౌరులుగా ఎదిగి దేశానికి గొప్ప పేరు తీసుకుని రావాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా వివిధ అంశాలలో విజేతలకు కలెక్టర్ జ్ఞాపికలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, పేరెంట్ టీచర్స్ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, లక్ష్మణ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
రాష్ట్రంలో రోడ్లను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ఒక కొత్త ప్రణాళికను సిద్ధం చేసింది. అదే హైబ్రిడ్ మోడల్ రోడ్ల విధానం. ప్రభుత్వ, ప్రైవేట్ పెట్టుబడులను కలిపే ఈ మోడల్.. వనరుల వినియోగాన్ని ఆప్టిమైజ్ చేస్తూ ప్రాజెక్టు సామర్థ్యాన్ని పెంచుతుంది. ఊంఒ ఫ్రేమ్‌వర్క్ కింద.. రాష్ట్ర ప్రభుత్వం మొత్తం ప్రాజెక్టు వ్యయంలో 40 శాతం భరిస్తుంది. మిగిలిన 60 శాతంప్రైవేట్ డెవలపర్లు నిధులు సమకూరుస్తారు. దీనిలో మొత్తం 12 వేల కిలోమీటర్ల రోడ్లను మూడు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేయడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీని కోసం ఒక ప్రత్యేకమైన యాప్‌ను ఉపయోగిస్తున్నారు. ఈ యాప్ ద్వారా రోడ్ల సమాచారాన్ని సేకరించి.. అభివృద్ధి పనులను ప్రారంభిస్తారు. వాహనదారులకు భారం లేకుండా, టోల్ ట్యాక్స్ లేకుండా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు ప్రభుత్వం తెలిపింది. రోడ్లు, భవనాల శాఖ ఆధ్వర్యంలో ఈ పనులు జరగనున్నాయి. మొత్తం 12 వేల కిలోమీటర్ల మేర రోడ్లను అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో 4,600 కిలోమీటర్లు, రెండో దశలో 4,600 కిలోమీటర్లు.. మూడో దశలో 2,800 కిలోమీటర్ల రోడ్లను అభివృద్ధి చేస్తారు. మొదటి దశలో చేపట్టే రోడ్లను గుర్తించడానికి అధికారులు ఒక యాప్‌ను ఉపయోగిస్తున్నారు. దీని ద్వారా రోడ్డు పొడవు, వెడల్పు, కల్వర్టులు, వంతెనలు, వాహనాల రాకపోకల సామర్థ్యం వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ సమాచారం ఆధారంగా ఏ రోడ్లను అభివృద్ధి చేయాలో నిర్ణయిస్తారు. మండల కేంద్రం నుంచి జిల్లా కేంద్రం వరకు రెండు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇక్కడ ఇలా 1,110 కి.మీ. రోడ్లను గుర్తించనున్నారు. జిల్లా కేంద్రం నుంచి రాజధాని వరకు నాలుగు వరుసల రహదారిని ఏర్పాటు చేస్తారు. దీని ద్వారాకూడా మిస్సింగ్ లింక్ కనెక్టివిటీని అందిస్తారు. ఇలాంటి 820 కి.మీ. రోడ్లను గుర్తించారు. వీటితో పాటు నేషనల్ హైవే, ముఖ్య జిల్లా రహదారుల, ఇతర జిల్లా రహదారులు లకు సంబంధించిన 10 వేల కిలోమీటర్లరోడ్లను కూడా అభివృద్ధి చేస్తారు. ఈ రోడ్లను అభివృద్ధి చేయడం వల్ల వాహనదారులపై ఎలాంటి భారం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'టోల్ ట్యాక్స్‌లను వసూలు చేసే ప్రసక్తే లేదు' అని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి శాసనసభలో ఇటీవల పేర్కొన్న విషయం తెలిసిందే. మొదటి దశ పనుల కోసం ప్రభుత్వం బడ్జెట్లో రూ.300 కోట్లను కేటాయించింది.

## సీఎం రేవంత్ వ్యాఖ్యాలను ఖండించిన ఏబీవీపీ

**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో పులులు లేవు, జింకలు లేవు, గుంట నక్కలు ఉన్నాయని అనడం సిగ్గుచేటని ఏబీవీపీ నేషనల్ కన్వీనర్ బాలకృష్ణ మండిపడ్డారు. 400 జింకలు, వైవిధ్యమైన చెట్లు ఉన్నాయి. చిరుత పులులు తిరుగుతున్నాయి. రియలేస్టేట్ బుద్ధి పోలేదు. భూములు అమ్మేందుకు యత్నిస్తున్నారని అయన ఆరోపించారు. పోరాటం చేస్తే వచ్చింది, మా యూనివర్సిటీ భూమిని ఇంచు కూడా వదలం. స్టార్ తాంబేళ్లు ఉన్నాయి. ఇక్కడ ఉన్న సంఘాలే గుంట నక్కలు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం గుంట నక్కలు. ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం. మీరు ఎప్పుడు అంటే అప్పుడు రండి ఏమేమి ఉన్నాయో చూపిస్తాం. యూనివర్సిటీ భూములు ఎక్కడ ఉన్నాయో చూపాలి. 2374 ఎకరాలు యూనివర్సిటీవే. 400 ఎకరాలు ఎక్కడ ఉన్నాయో చెప్పాలి. విద్యార్థి సంఘాలను అడ్డుపెట్టుకుని డ్రామాలు ఆడుతున్నారు. విద్యార్థి సంఘాల పవర్ ఏంటో చూపిస్తామని అన్నారు.

## సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట

- ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో వక్తలు



**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు :**
సీఎం రిలీఫ్ ఫండ్‌తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించుకోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం మండల లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగింది. ఖమ్మం రూరల్ మండలంలో 31మంది లబ్దిదారులకు రూ. 9,33, 500 విలువ చేసే చెక్కులను, తిరుమలాయపాలెం మండలంలో 24మంది లబ్దిదారులకు రూ. 5,91, 500 విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం వక్తలు మాట్లాడుతూ... మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, ధరావత్ రామ్మూర్తి నాయక్, మద్ది మల్లా రెడ్డి, నాగండ్ల శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండల అధ్యక్షుడు బెల్లం శీను, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి, డైరెక్టర్లు జడల నగేష్ గౌడ్, కర్లపూడి భద్రకాళి, భూక్య సురేష్ నాయక్, వెంపటి రవి, సుధాకర్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, తాటికొండ కిరణ్, మెండె వెంకటేష్ యాదవ్, రానేరు యాదగిరి, రానేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎధులాపురం మున్సిపాలిటీ పరిధిలో ఇఫ్తార్ దావత్








**ఖమ్మం బ్యూరో, తెలంగాణ ముచ్చట్లు:**
ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు. శుక్రవారం ఎధులాపురం మున్సిపాలిటీ, వరంగల్ క్రాస్ రోడ్ మసీదు నందు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా పాల్గొన్న మద్దులపల్లీ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు. హరినాథ్ బాబు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసం లో భక్తి శ్రద్ధలతో ముస్లిం సోదరులు ఉపవాస దీక్ష ను నెల రోజుల పాటు నిర్వహిస్తారన్నారు. అలాగే వారికి ముందుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు కందుకూరు. వెంకట నారాయణ, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్ పీ. చారి, కళ్లెం. శేష్ రెడ్డి, సురేష్ రెడ్డి, సంగయ్య, ముస్లిం మైనారిటీ సభ్యులు మౌలి సాబ్ ఆరిఫ్ ఖాన్, మన్సూర్ అలీ, హుస్సేన్, అబ్బుదు, ఖాదర్, ఇమామ్, ఖాజా మియా పాల్గొన్నారు

## రైజింగ్‌లో రియల్ రంగం..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ దారుణంగా పడిపోయిందన్నది కేవలం ప్రచారం మాత్రమే. ధరలు ఏ మాత్రం తగ్గలేదు. కొనుగోళ్లు కొంత వరకూ తగ్గి ఉండవచ్చేమో కానీ, ఇతర నగరాలకంటే హైదరాబాద్‌లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య ఈరోజుకు కూడా ఎక్కువగా కనపడుతుంది. ఎందుకంటే అవుటర్ రింగ్ రోడ్డు దగ్గర, రీజనల్ రింగ్ రోడ్డు ప్రాంతంలోనూ భూముల ధరలు ఏమాత్రం తగ్గడం లేదన్నారు. ఇందుకు ఒకఉదాహరణ చెప్పాలంటే తెల్లాపూం లో చదరపు గజం ధర ఎనభై వేల రూపాయలు పలుకుతుంది. నిజానికి రియల్ ఎస్టేట్ రంగం ఏ మాత్రం పడిపోయినా భూముల ధరలు పెరగవు. కనీసం స్థిరంగానైనా కొనసాగేవని రియల్ ఎస్టేట్ వ్యాపారులే చెబుతున్నారు. అయితే అంతర్జాతీయంగా జరుగుతున్న పరిణామాల ప్రభావం కొంత రియల్ ఎస్టేట పై పడిందని కొందరు అంగీకరిస్తున్నారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికయిన తర్వాత ఆయన తీసుకుంటున్న నిర్ణయాలు భారతీయ కుటుంబాలపై ఎక్కువగా ప్రభావం చూపాయి. దీంతో కొంత కొనుగోళ్లు ఈ ఏడాది జనవరి నెల నుంచి కొంత తగ్గింది వాస్తవమే అయినా పూర్తిగా పడిపోయాయన్నది అవాస్తవమని, కేవలం బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు తప్పించి ఇంకా ధరలు భవిష్యత్ లో పెరుగుతున్నాయని తెలిపారు. ఇక ఫ్యూచర్ సిటీ సమీపంలోనూ ఇటీవల భూముల ధరలకు రెక్కలు వచ్చాయని, అక్కడ ఎకరం పొలం ధర యాభై లక్షల రూపాయల నుంచి కోటి రూపాయల వరకూ పలుకుతుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల రాజధానుల కల్లా హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగం నిత్యం రైజింగ్ లోనే ఉందని రియల్ ఎస్టేట్ రంగ నిపుణులు చెబుతున్నారు. బెంగళూరు నగరంలో కనీసం యాభై లక్షలకు డబుల్ బెడ్ రూం కొనలేని పరిస్థితి ఉందని, అక్కడి ట్రాఫిక్ తో పాటు తాగునీటి ఇబ్బందులు, భూగర్భజలాలు ఎండిపోవడం, వర్షాకాలంలో మునిగిపోవడం వంటివి హైదరాబాద్ లో లేని కారణంగా ఎక్కువ మంది స్థిరాస్థిపై పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నారు. అదే సమయంలో చెన్నై లాంటి నగరంలోని వాతావరణం కూడా సహకరించకపోవడంతో ఇప్పటికీ రియల్ ధరలు ఏమాత్రం తగ్గలేదని బిజినెస్ నిపుణులు చెబుతున్నారు. ఎప్పటికప్పుడు కొత్త వెంచర్లు పుట్టుకొస్తుండటమే ఇందుకు ఉదాహరణ అని అంటున్నారు. ఈ రెండు నగరాలు పరిధికి మించి విస్తరించడం కూడా హైదరాబాద్‌లో కొనుగోళ్లు పెరగడానికి కారణంగా చెబుతున్నారు. అయితే హైడ్రా వచ్చిన తొలినాళ్లలో కొంత రియల్ ఎస్టేట్ రంగం దెబ్బతిన్న మాట వాస్తవమే అయినప్పటికీ ఇప్పుడు అన్నీ సరిచూసుకుని, న్యాయవాదులతో సరి చూపించుకుని కొనుగోలు చేసేవారి సంఖ్య ఎక్కువగా కనపడుతుందని తెలిపారు. మరోవైపు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి భూముల విలువ పెరుగుతుందని మంత్రి చెప్పిన తర్వాత గత రెండు రోజుల నుంచి రిజిస్ట్రేషన్ల సంఖ్య కూడా ఎక్కువగా కనిపిస్తుందని తెలిపారు. గతంలో ఎన్ఆర్ఐలు కొంత ఇక్కడ ఆస్తులు కొనుగోలు చేసేందుకు వెనుకంజ వేసినా తర్వాత తిరిగి గత రెండు నెలల నుంచి పుంజుకోవడంతో రియల్ ఎస్టేట్ రంగం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లితుందని, అయితే అన్ని సదుపాయలను, న్యాయ పరంగా చిక్కులు ఏమీ లేవని తెలుసుకున్న తర్వాత మాత్రమే కొనుగోలు చేస్తున్నందున కొంత ఆలస్యమవుతుందని రియల్ రంగ నిపుణులు అంటున్నారు.

## 9 ప్లాట్ల వేలం రద్దు..?

**హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు :**
హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు వేలం వేసిన ప్లాట్ల వ్యవహారం మళ్లీ మొదటికి వచ్చింది. ప్లాట్లు వేలంలో సొంతం చేసుకున్న కొందరు డబ్బులు కట్టకపోవడంతో వేలం రద్దు చేయాలని హౌసింగ్ బోర్డు తాజాగా డిసైడ్ అయింది. గతేడాది డిసెంబరులో కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పరిధిలో మిగిలిన ప్లాట్లను వేలం వేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం 72 ప్లాట్లను వేలం వేయాలని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల 44 ప్లాట్లకు మాత్రమే వేలం వేశారు. వాటిలో కేవలం 19ప్లాట్లు మాత్రమే అమ్ముడు పోయాయి. పశ్చిమ జోన్‌లో మె?త్తం 12 ప్లాట్లు అమ్ముడుపోగా.. వాటిలో 9ప్లాట్ల వేలం రద్దు చేయాలని అధికారులు తాజాగా నిర్ణయించారు. రూల్స్ ప్రకారం.. వేలంలో ప్లాటు దక్కించుకున్న వారు అయిదు రోజుల్లో 25 శాతం డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. మిగిలిన డబ్బు రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాలి. కానీ ముగ్గురు మాత్రమే పూర్తి డబ్బును చెల్లించారు. మిగిలిన వారు కొంత డబ్బు కట్టి వేలంలో పాల్గొన్నారు. ప్రస్తుతం వేలంపై తెలంగాణ హైకోర్టులో కేసు నడుస్తోంది. కోర్టు తీర్పు వచ్చాక రిజిస్ట్రేషన్ చేయాలని అధికారులు అనుకుంటున్నారు. వేలం జరిగి రెండు నెలలు అయినా.. 9 మంది 25 శాతం కూడా డబ్బు కట్టలేదు. అందుకే ఆ ప్లాట్ల వేలం రద్దు చేయాలని తాజాగా నిర్ణయించారు. డబ్బులు చెల్లించిన వారికి నోటీసులు పంపిస్తున్నట్లు అధికారులు తెలిపారు. నోటీసులు జారీ చేసే ప్రక్రియ మొదలు పెట్టినట్లు తెలిపారు. ప్లాట్ల వేలంపై వివాదం.. అయితే, హౌసింగ్ బోర్డు ప్లాట్ల వేలంపై వివాదాలు నెలకొన్నాయి. గతేడాది వేలంపాట జరగ్గా.. ఫేజ్-15 నివాసితులు వ్యతిరేకించారు. వారు ప్లాట్ల వేలాన్ని నిలిపివేయాలని తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. వేలం వేసిన భూమిలో కొంత భాగాన్ని రోడ్డు విస్తరణ కోసం కేటాయించారని.. నిబంధనలను ఉల్లంఘించి ప్లాట్లను విక్రయిస్తున్నారని పిటిషనర్లు హైకోర్టును ఆశ్రయించారు. మొదట 80 నుండి 100 అడుగులకు రహదారిని విస్తరించాలని అనుకున్నా ప్రతిపాదిత రహదారిలోని 10 అడుగులను అమ్మకానికి పెట్టారని పేర్కొన్నారు. దీనిపై ప్రస్తుతం హైకోర్టులో కేసు నడుస్తోంది. ఈ కేసు పూర్తయిన తర్వాత ప్లాట్లు దక్కించుకున్నవారికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

# శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**



శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా గడపాలని సీపీ అంబర్ కిషోర్ ఝా అన్నారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ సిహెచ్. చక్రపాణి, ఏఎస్ఐ రవీందర్ రావు -1659, జి. రవీందర్ కుమార్ - 1850, ఏ ఆర్ ఎస్ఐలు కె. రాజయ్య, అహ్మద్ ఆలీ బేగ్, హెడ్ కానిస్టేబుల్ ఏ. రమేష్ -2389లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీ విరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగ విరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేందర్ రావు, ఏఓ శ్రీనివాస్, ఆర్ఐ దామోదర్, సూపరింటెంట్స్ మనోజ్ కుమార్, సంధ్య, ఆర్ఎస్ఐ రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగంతో పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



# నా భూమిని కబ్జా చేశారు.. నాకు న్యాయం చేయండి

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

హనుమకొండ జిల్లా వడ్డేపల్లి జవహర్ కాలనీలోని సర్వే నెంబర్ 27, 28 లో నాకు ఉండబడిన 2310 చదరపు గజాల భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి అక్రమంగా కట్టడాలు నిర్మించారు. ఆ భూమిని నేను 2013లో కొనుగోలు చేశాను. ఈ భూమిలో 2013 నుండి 2022 వరకు ఎటువంటి కట్టడాలు నిర్మించలేదు 2022లో కొందరు వ్యక్తులు అక్రమ ంగా తప్పుడు పత్రాలు సృష్టించి భూమిలో పిల్లర్ గుంతలు తీస్తుండగా మేము వచ్చి ఈ భూమి మాది అని వారికి చెప్పి అక్కడి నుండి వారిని వెళ్లగొట్టడం జరిగింది అదే అదునుగా భావించిన కొందరు వ్యక్తులు ఈ భూమిపై తప్పుడు పత్రాలు సృష్టించి అక్రమ కట్టడాలు నిర్మించారు. మేము పలుమార్లు మున్సిపల్ ఆఫీస్ చుట్టూ తిరిగిన అక్కడ ఉన్నటువంటి అధికారులు ఎవరూ పట్టించుకోలేదు. మరియు గ్రీవెన్స్ సెల్ లో కూడా దరఖాస్తులు ఇవ్వడం జరిగింది అయినా అధికారులు ఎవరు పట్టించు కోలేదు. అధికారులు కూడా వారికే సపోర్ట్ చేయడం జరిగింది. నేను 2022 నుంచి గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన ఎన్నో దుర్మార్గాలపై పోరాటాలు చేశాను. దయచేసి ఇప్పటికైనా అధికారులు స్పందించి నాకు న్యాయం చేయాలని మీడియా ముఖంగా తెలియజేస్తున్నాను..

# పెద్దపల్లి జిల్లాలో పరువు హత్య

**పుట్టినరోజు నాడే యువకుడి ప్రాణాలు బలిగొన్న ప్రేమ**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**



పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరి తోట గ్రామంలో గురువారం రాత్రి దారుణ హత్య జరిగింది. సాయికుమార్(17) అనే యువకుడు తన పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన ఓ యువతి తండ్రి సదయ్య గొడ్డలితో దాడి చేసి హత్య చేసాడు. సాయి కుమార్ సదయ్య కుమార్తె గత కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య వారి ప్రేమను వ్యతిరేకించాడు. గురువారం రాత్రి సాయికుమార్ పుట్టినరోజు కావడంతో తన స్నేహితులతో కలిసి గ్రామం శివారులో వేడుకలు జరుపుకుంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న సదయ్య అక్కడికి చేరుకుని సాయికుమార్‌పై గొడ్డలితో దాడి చేయడంతో తీవ్రంగా గాయపడిన సాయి కుమార్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఏసీపీ గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృత దేహాన్ని పొస్టు మార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతుని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందుతుడని అరెస్టు చేశారు. పుట్టిన రోజు నాడే ఈ దారుణ హత్యకు గురి కావడం ముప్పిరి తోట గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

# ఉచిత ఆర్మీ రిక్రూట్మెంట్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

**-2 నెలలపాటు అభ్యర్థులకు వసతితో పాటు ఉచిత శిక్షణ**

**-ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్ట్ ఉచిత శిక్షణకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి - తెలంగాణ ముచ్చట్లు :**



ఆర్మీ రిక్రూట్మెంట్ టెస్టులో ఉత్తీర్ణత సాధించేందుకు గాను పెద్దపెల్లి జిల్లా అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ రాత పరీక్షకు ఆసక్తి గల అభ్యర్థులకు ఉచిత శిక్షణ అందించేందుకు చేపట్టిన అభ్యర్థుల ఎంపిక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ అగ్ని వీర్ ద్వారా ఇండియన్ ఆర్మీలోకి రిక్రూట్మెంట్ కొరకై 2025- 26 సంవత్సరముకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదలైన సందర్భంగా పెద్దపల్లి జిల్లాలో అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు రాత పరీక్ష,శరీర దారుఢ్యం కు సంబంధించిన శిక్షణను పూర్తి వసతితో అందించేందుకు నిర్ణయించామని తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాల నుంచి ఆసక్తి గల 359 అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించామని , నేడు 240 మంది అభ్యర్థులు రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియం నకు చేరుకున్నారని, వీరికి రిటైర్డ్ ఆర్మీ జవాన్ల పర్యవేక్షణలో రన్నింగ్ ఇతర ఫిజికల్, మెడికల్ టెస్టులు నిర్వహించామని అన్నారు. టెస్ట్ లో అర్హత సాధించిన అభ్యర్థులకు పూర్తి స్థాయిలో రెండు మాసాల పాటు వ్రాత పరీక్ష, శరీరం దారుఢ్యం సంబంధించిన శిక్షణను వసతితో కూడా కలిపి ఎన్టిపిసి సహకారంతో పూర్తి స్థాయిలో ఉచితంగా అందిస్తున్నారని, ఉచిత శిక్షణను అభ్యర్థులు పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, జిల్లా యువజన, క్రీడా అధికారి సురేష్ ,రామగుండం ఏసిపి రమేష్ , మిలిటరీ జవాన్ మహిపాల్ రెడ్డి , ఇతర సిబ్బంది, పాల్గొన్నారు.

# సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ముఖ్య ఉద్దేశం..




**- జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా , తెలంగాణ ముచ్చట్లు :**

సద్గునాలను పెంపొందించడమే రంజాన్ మాస ముఖ్య ఉద్దేశమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పట్టణ ముస్లిం పెద్దలు, పోలీసు ముస్లిం ఉద్యోగులకు ఎస్పీ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ క్రమశిక్షణ, దాతృత్వం కలయికే రంజాన్ మాసం అన్నారు. రంజాన్ మాసం అందరిలో సోదర భావం పెంపొందిస్తుందని, ఈ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని ఎస్పీ కిరణ్ ఖరే ఆకాంక్షిం చారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ మత సామరస్యానికి ప్రతీక రంజాన్ మాసం అని, సర్వ మతాల సారం ఒకటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన, ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ సోదరా భావం, మానవత్వం పెంపొందిస్తాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి, కాటారం డిఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి, డిటిఓ సందాని, జిల్లా పరిధి లోని సిఐలు ఎస్సైలు, పట్టణ ముస్లిం పెద్దలు, పాల్గొన్నారు.

# పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు అందించాలి







**- లా ఎన్ ఫోర్స్ మెంట్ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఈఓ**

**పెద్దపల్లి- తెలంగాణ ముచ్చట్లు :**

పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సలహాలు, సూచనలు అందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఓటర్ జాబితా సవరణ పై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు . సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి. వేణు, జే. అరుణశ్రీలతో కలిసి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గతం లో కంటే నిర్వహించిన ఎన్నికల కంటే మెరుగ్గా రాబోయే రోజుల్లో ఎన్నికలు నిర్వహించేందుకు, అన్ని వర్గాలకు చెందిన ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు వినూత్న కార్యక్రమాలు అమలుకు, పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని ఆయన తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మార్గదర్శకాల పట్ల ప్రతి ఒక్క సిబ్బంది అవగాహన కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరికి తమ పాత్ర పట్ల , విధులు గురించి పూర్తిగా తెలిసి ఉండాలని అన్నారు. సజావుగా శాంతి భద్రతల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుకు చేపట్టాల్సిన చర్యల గురించి సలహాలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు గంగయ్య, సురేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్‌తో మతసామరస్యం







**- వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ, తెలంగాణ ముచ్చట్లు :**

జులైవాడ 50వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విజయ్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం మరియు హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్, కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వినయ్ భాస్కర్ మాట్లాడుతూ ఇఫ్తార్ విందు అనేది మత సామరస్యానికి ప్రతీకా అని భారతదేశమే సర్వమత సమ్మేళనమని ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు అదేవిధంగా ముస్లింల అభ్యున్నతికి బిఆర్ఎస్ పార్టీ గాని నేను గాని ఎప్పుడూ ముందుంటామని తెలియజేశారు కులాలు మతాలకు అతీతంగా ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన 50 డివిజన్ సీనియర్ నాయకులు విజయ్ ప్రకాష్ రెడ్డిని అభినందించారు విజయ్ ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ విందు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన ముస్లిం సోదరులకు, ముఖ్యఅతిథిగా హాజరైన వినయ్ భాస్కర్‌కి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు

# పెట్రోల్ బంకులే టార్గెట్?

**అనంతపురం, తెలంగాణముచ్చట్లు:**

దొంగలు పెట్రోలు బంకులను టార్గెట్ చేశారా అంటే అవుననే అనిపిస్తోంది. అనంతపురంలో రెండు పెట్రోలు బంకుల్లో చోరీకి పాల్పడి లక్షల రూపాయల నగదు ఎత్తుకెళ్తే... మరోచోట కొందరు బంకులో పెట్రోలు కొట్టించుకొని మనీ ఆన్‌లైన్ పేమెంట్ చేస్తున్నట్టు నటిస్తూ.. బంక్ సిబ్బందికి టోకరా ఇచ్చి పారిపోయారు. ఈ మధ్య కాలంలో మోసాలు ఎక్కువైపోతున్నాయి. క్రియేటివిటీ ఉపయోగించి.. అమాయకులను బురడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి తరహ ఘటన ఒకటి గుంటూరులో చోటు చేసుకుంది. ఇటీవల అన్ని పేమెంట్స్ యూపీఐలో జరుగుతున్నాయ్. ఇక దాన్ని తమకు వీలుగా చేసుకుని.. పెట్రోల్ బంక్ సిబ్బందిని మోసం చేసి ఉడాయించారు. అది గుం టూరు. కొరిటిపాడు ఏరియా.. రాత్రి 10 గంటల సమ యంలో హరిహర మహల్ సెంటర్‌లోని పెట్రోల్ బంకు లోకి వచ్చారు ఇద్దరు వ్యక్తులు. 1000కి పెట్రోల్ కొట్టమని అక్కడున్న సిబ్బందిని అడిగారు. డబ్బులు ఫోన్ పే చేస్తామని.. పెట్రోల్ కొట్టమని అక్కడున్న వ్యక్తికి చెప్పారు. అతడు కూడా ఈ ఇద్దరు యూపీఐ చేస్తారేమోనని అనుకుని.. పెట్రోల్ కొట్టాడు. కాసేపు ఆ ఇద్దరు యువకులు ఫోన్ పే చేస్తున్నట్టుగా నటించారు. ఈలోపు పెట్రోల్ బంక్‌లో రద్దీ పెరిగింది. ఇక చెక్ చేయగా.. ఆ యువకులు కేవలం 95 మాత్రమే ఫోన్ పే చేసి వెళ్లిపోయారని గుర్తించారు. దీంతో తాను మోసపోయానని గ్రహించిన పెట్రోల్ బంక్ సిబ్బంది.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీసీ కెమెరా విజువల్స్ సాయంతో యువకులను పట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు పోలీసులు.

# రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రిని కలిసిన రామ రాజేష్ ఖన్నా



**సంగారెడ్డి జిల్లా, తెలంగాణ ముచ్చట్లు :**

ఎన్‌హెచ్‌ఎం ఉద్యోగులకు సంబంధించి 510 జీవోను సవరించి నాలుగు వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎన్హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా కోరారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నర్సింహాను శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆయన ఉద్యోగులతో కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం, ఆయన మాట్లాడుతూ దేశంలోని మణిపూర్, హిమాచల్ ప్రదేశ్, ఒడిస్సా, మహారాష్ట్ర రాష్ట్రాలలో రెగ్యులరైజ్ చేసిన తరహాలో ఆయా రాష్ట్రాల జీవోలను బట్టి 510 జీవోను సవరించి తెలంగాణ రాష్ట్రంలో ఎన్‌హెచ్‌ఎం పరిధిలో విధులు నిర్వహిస్తున్న నాలుగు వేల మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు న్యాయం చేయాలన్నారు. ఆయా రాష్ట్రాలలో రెగ్యులరైజ్ చేసిన కాపీలను ఆయన మంత్రికి అందజేశారు. ఈ విషయమై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ త్వరలోనే నాలుగు వేల కుటుంబాలకు వెలుగులు నింపేందుకు కృషి చేస్తానన్నారు. 510 జీవోను సవరించాలని మంత్రి ఫోన్లో అధికారులతో మాట్లాడటం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరికి క్యాడర్ ఫిక్సేషన్ చేసి క్యాడర్కు కొత్త వేతనం ఇచ్చే విధానాన్ని మంత్రి తెలిపారన్నారు. సుప్రీం కోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనాన్ని త్వరలోనే ఇస్తామన్నారు. ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కు కొంత సమయం పడుతుందని మంత్రి వివరించారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఆయుష్ అధ్యక్షులు ఎన్. శ్రీనువాసు తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం

**కోరుట్ల, తెలంగాణ ముచ్చట్లు :**

జిల్లాలో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసినట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారన్న ప్రక్క సమాచారంతో శుక్రవారం సీసీఎస్ పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 22,920 రూపాయలు, 06 మొబైల్ ఫోన్స్ ను సీజ్ చేసినట్లు సీసీఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. పేకాట ఆడుతూ పట్టుబడ్డ వారిని కోరుట్ల పోలీసులకు అప్పగించగా కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాలతో అక్రమ,అసాంఘిక కార్యక్రమాలపై నిఘా పటిష్టం చేసి,పక్క సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నట్లు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.







### ఉప్పల్‌లో సన్‌రైజర్స్ ఓటమి.. కావ్యా మారన్

# రియాక్షన్స్ చూశారా..!

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఐపీఎల్ ప్రదర్శనతో వార్తల్లో నిలిచిన ఆటగాళ్లను చాలామందినే చూశాం. స్టేడియంలో మ్యాచ్ వీక్షిస్తూ అభిమానులను అలరించే సెలబ్రిటీలను చూశాం. అయితే.. సినీతారలకు ఏమాత్రం తీసిపోని క్రేజ్ ఆమె సొంతం. తను ఎవరో కాదు కావ్యా మారన్ ఐపీఎల్ ఎడిషన్ వచ్చిందంటే చాలు ఫ్యాన్స్‌కు ఆమె పేరు గుర్తుకు వస్తుంది. ప్రతి సీజన్‌లో తమ జట్టు సన్‌రైజర్స్ హైదారబాద్‌ను ఉత్సాహపరుస్తూ ఉండే కావ్య.. స్టేడియంలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంటుంది. 18వ ఎడిషన్‌లో భాగంగా ఉప్పల్ స్టేడియంలో హైదారబాద్ జట్టు ఆడిన రెండు మ్యాచుల్లోనూ ఈ బ్యూటీ తెగ సందడి చేసింది.సన్‌రైజర్స్ హైదరాబాద్ సీఈఓ అయిన కావ్య.. ఆటలో పూర్తిగా లీనమైపోతుంది. అంతేకాదు ఇన్నింగ్స్ ఆసాంతం రకరకాల హావభావాలు పలికిస్తుంటుంది. సన్‌రైజర్స్ ఆటగాళ్లు బౌండరీలు బాదేస్తుంటే చప్పట్లు, కేరింతలు కొడుతూ ఖుషీ అవుతుంది కావ్య. అందుకే.. కెమెరావాళ్లు బిగ్ స్క్రీన్‌పై ఆమె రియాక్షన్స్‌ను చూపిస్తుంటారు. మార్చి 27న ఉప్పల్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో సన్‌రైజర్స్ ఇన్నింగ్స్ సమయంలో కావ్య.. పలురకాల ఎక్స్‌ప్రెషన్స్‌తో కెమెరా కంట పడింది.ఓపెనర్ ట్రావిస్ హెడ్ గాల్లోకి లేపిన బంతిని పూరన్ క్యాచ్ పట్టేందుకు సిద్ధమవుతుండగా 'ఓ నో' అంటూ రియాక్షన్ ఇచ్చిన కావ్య.. పూరన్ బంతిని వదిలేసినప్పుడు.. 'ఓ గాడ్ బతికిపోయాడు' అంటూ తలపై చేయి పెట్టుకుంది. ఇక ఛేజింగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్ బ్యాటర్లు ధనాధన్ ఆడుతుంటూ కావ్య.. ముఖం చిన్నబోయింది. తన సీట్లో డల్‌గా కూర్చుండిపోయింది.

### మాజీ పేసర్ కన్నుమూత..

## ఆ వరల్డ్ కప్‌తో ముగిసిన కెరీర్ ..!



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ప్రపంచ క్రికెట్‌లో విషాదం నెలకొంది. ఇంగ్లండ్ మాజీ క్రికెటర్ పీటర్ లెవర్ కన్నుమూశాడు. 84 ఏళ్ల వయసున్న పీటర్ అనారోగ్యంతో మార్చి 27న మరణించాడు. దాంతో, ఇంగ్లండ్ మాజీ ఆటగాళ్లు సంతాపం తెలియజేస్తున్నారు. తొలితరం పేస్ బౌలర్లలో ఒకడైన పీటర్ ఇంగ్లండ్ తరఫున ఆడింది తక్కువ మ్యాచులే. కానీ, ఆడినన్ని రోజులు తన ముద్ర వేశాడీ పేస్ గన్.దేశవాళీలో, కౌంటీల్లో లాంక్‌షైర్ జట్టుకు ఆడిన పీటర్ తన పేస్ పవర్ చూపించాడు. తన ప్రతభతో ఇంగ్లండ్ జట్టుకు ఎంపికైన అతడు 17 టెస్టులు, 10 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 36.80 సగటుతో 41 వికెట్లు కూల్చిన ఈ స్పీడ్‌స్టర్ .. రెండు ఫార్మాట్లలో కలిపి 52 వికెట్లు పడగొట్టాడు. ఇక బ్యాటుతోనూ రాణించి 350 పరుగులు సాధించాడు.పీటర్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసింది ల్యాంక్‌షైర్ క్రికెట్ క్లబ్. 1960 నుంచి 1976 మధ్యకాలంలో పీటర్ 301 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడాడని, 796 వికెట్లు ఖాతాలో వేసుకున్నాడని ఎక్స్ పోస్ట్‌లో తెలిపింది. పీటర్ కెరియర్‌లో 1975 సంవత్సరానికి ఓ ప్రత్యేకత ఉంది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ఆ ఏడాది తొలిసారి వన్డే వరల్డ్ కప్ పోటీలు నిర్వహించింది. ఆ ప్రపంచ కప్ ఆడిన ఇంగ్లండ్ జట్టులో సభ్యుడైన పీటర్‌కు.. ఆ టోర్నీనే ఆఖరిది అయింది.

# ఆర్సీబీ వర్సెస్ సీఎస్కే హిస్టారికల్ క్లాష్..ఇదే..?



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఆర్సీబీ– సీఎస్కే.. ఐపీఎల్‌లో వీటిని చిరకాల ప్రత్యర్థులుగా చెబుతుంటారు. ఈ రెండు జట్లు బరిలోకి దిగితే కొదమ సింహాల్లా కొట్టుకుంటాయి. ట్రోఫీ సంగతి తర్వాత.. ఫస్ట్ ఈ మ్యాచ్‌లో గెలవాలి అని డిసైడ్ అవుతాయి. ఈ రెండు టీమ్స్ మధ్య రైవల్రీ క్యాష్ రిచ్ లీగ్‌కే హైలైట్ అని చెప్పాలి. అలాంటిది మరోమారు బెంగళూరు, చెన్నై తలపడనున్నాయి. శుక్రవారం సాయంత్రం చెపాక్ స్టేడియంలో ఈ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో ఇవాళ్టి క్లాష్‌లో ఇరు జట్ల ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉండనుంది అనేది ఇప్పుడు చూద్దాం. విన్నింగ్ స్ట్రీక్‌ను కంటిన్యూ చేయాలని చూస్తున్న చెన్నై జట్టు.. దాదాపుగా తొలి మ్యాచ్‌లో ఆడించిన జట్టునే రిపీట్ చేసే చాన్స్ కనిపిస్తోంది. ఓపెనర్లుగా రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర బరిలోకి దిగుతారు. దీపక్ హుడా, రచిన్ రవీంద్ర వరుసగా ఫస్ట్ డౌన్, సెకండ్ డౌన్‌లో ఆడతారు. శివమ్ దూబె, సామ్ కర్రన్, ధోని ఫినిషింగ్ బాధ్యతలు చూసుకుంటారు. స్పెషలిస్ట్ స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, నూర్ అహ్మద్ దిగుతారు. నాథన్ ఎల్లిస్, ఖలీల్ అహ్మద్ పేస్ రెస్పాన్సిబిలిటీస్ చూసుకుంటారు. రాహుల్ త్రిపాఠి, కమ్లేష్ నాగర్‌కోటిలో ఒకరు మ్యాచ్ కండిషన్స్‌ను బట్టి ఇంపాక్ట్ ప్లేయర్లుగా ఆడతారు. ఆర్సీబీలో రెండు మార్పులు ఖాయంగా కనిపిస్తున్నాయి. పేసర్ భువనేశ్వర్ రీఎంట్రీ ఇవ్వడం ఖాయం. ఓపెనర్లుగా కోహ్లీ, సాల్ట్ ఆడతారు. కెప్టెన్ పాటిదార్ ఫస్ట్ డౌన్‌లో, లియామ్ లివింగ్‌స్టన్ సెకండ్ డౌన్‌లో దిగడం పక్కా. జితేష్ శర్మ, టిమ్ డేవిడ్ ఫినిషింగ్ బాధ్యతలు చూసుకుంటారు. కృనాల్ పాండ్యా, సుయాష్ శర్మ స్పిన్ రెస్పాన్సిబిలిటీస్ తీసుకుంటారు. జోష్ హేజల్‌వుడ్, భువనేశ్వర్ పేస్ యూనిట్‌ను నడిపిస్తారు. మ్యాచ్ సిచ్యువేషన్‌ను బట్టి పడిక్కల్, యష్ దయాల్‌లో ఒకరు ఇంపాక్ట్ సబ్‌గా ఆడతారు.రుతురాజ్ గైక్వాడ్ (కెప్టెన్), రచిన్ రవీంద్ర, దీపక్ హుడా, శివమ్ దూబె, రవీంద్ర జడేజా, సామ్ కర్రాన్, ఎంఎస్ ధోని (వికెట్ కీపర్), రవిచంద్రన్ అశ్విన్, నూర్ అహ్మద్, నాథన్ ఎల్లిస్, ఖలీల్ అహ్మద్.ఇంపాక్ట్ సబ్: రాహుల్ త్రిపాఠి/కమ్లేష్ నాగర్‌కోటి. ఆర్సీబీ ప్లేయింగ్ 11 (అంచనా): విరాట్ కోహ్లీ, ఫిలిప్ సాల్ట్, రజత్ పాటిదార్ (కెప్టెన్), లియామ్ లివింగ్‌స్టన్, జితేష్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, కృనాల్ పాండ్యా, రసిఖ్ దార్, సుయాష్ శర్మ, జోష్ హేజల్‌వుడ్, భువనేశ్వర్ కుమార్.

# కోహ్లీపై ధోని అప్పీల్.. రివ్యూ..?

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగుతున్న హై వోల్టేజ్ మ్యాచులో అభిమానులకు ఊహించని ట్విస్ట్ ఎదురైంది. ఈ మ్యాచ్‌లో కోహ్లీ బ్యాటింగ్ చేస్తున్న సమయంలో.. ఎంఎస్ ధోని (డిజిటల్ రివ్యూ సిస్టమ్) నైపుణ్యంతో ఎప్పుడూ స్పాట్‌లైట్‌లో ఉండే 'కెప్టెన్ కూల్', ఈసారి మాత్రం మిస్సయ్యాడు. చెపాక్‌లో జరుగుతున్న ఈ థ్రిల్లింగ్ మ్యాచులో ధోని తీసుకున్న ఓ రివ్యూ మాత్రం విఫలమైంది. దీంతో ఇది అతని అపూర్వమైన ట్రాక్ రికార్డ్‌కు భంగం కలిగించిందని చెప్పవచ్చు. అంతేకాదు ఇదే సమయంలో విరాట్ కోహ్లీ ఫ్యాన్స్ మాత్రం సంతోషం వ్యక్తం చేశారు. ఆ క్రమంలో పలువురు అభిమానులు ధోని ఫెయిలైందని కామెంట్లు చేశారు.మూడో ఓవర్‌లో ఖలీల్ అహ్మద్ వేసిన బంతిని విరాట్ కోహ్లీ తన ప్యాడ్స్‌పై ఎదుర్కొన్నాడు. ఆ సమయంలో బౌలర్ ఖలీల్ అహ్మద్ కోసం క్లైమ్ చేసాడు. అయితే, ఈ సంఘటనలో అంపైర్ కోహ్లీని అవుట్ అని నిర్ణయించలేదు. కానీ ధోని వచ్చి ఒక చిన్న చర్చ చేసిన తర్వాత, రుతురాజ్ గైక్వాడ్‌కు రివ్యూ తీసుకోవాలని సూచించాడు. ఆ క్రమంలో వీడియో రీప్లే చూసినప్పుడు, బంతి లెగ్-స్టంప్ నుంచి బయటికు వెళ్లినట్లు కనపడింది. దీంతో తన మొదటి రివ్యూలో



ఫెయిలైంది. ఈ అనూహ్య పరిణామంతో విరాట్ కోహ్లీ అభిమానులు ఓ వైపు స్టేడియంలో సంబరాలు చేసుకుంటూనే, మరోవైపు సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఈసారి ధోనీ రివ్యూ సిస్టమ్‌కు చెక్ అంటూ ట్రోల్ చేస్తున్నారు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ టాస్ గెలిచి మొదట బౌలింగ్ ఆప్షన్ ఎంచుకున్నాడు.

# కోహ్లీ ఔట్.. ఆర్సీబీకి మరో షాక్..!



**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

ఆర్సీబీకి భారీ షాక్ తగిలింది. 12వ ఓవర్లో నూర్ అహ్మద్ బౌలింగ్‌లో కింగ్ కోహ్లీ జడేజాకు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. తొలి నుంచి తడబడ్డ కోహ్లీ ఆ తరువాత కాస్త తేరుకున్నట్టు అనిపించినా భారీ షాట్ ఆడబోయి వికెట్ సమర్పించుకున్నాడు. నూర్ బౌలింగ్‌లో మిడాన్ షాట్ ఆడబోయి జడేజాకు క్యాచ్ ఇచ్చుకున్నాడు. 31 పరుగులకు ఔటయ్యాడు. మ్యాచ్ ప్రారంభమైన నాటి నుంచీ కోహ్లీ నెమ్మదిగా ఆడటం ప్రారంభించాడు. మరోవైపు సాల్ట్ పరుగుల వరద పారించాడు. దీంతో, ఆర్సీబీ స్కోరు వేగంగా పెరిగింది. ఆ తరువాత సాల్ట్ వికెట్ కోల్పోవడంతో ఆర్సీబీ నెమ్మదించింది. అయితే, ప్రతి ఓవర్లో దాదాపు ఒకటో రెండో బౌండరీలు రావడంతో ఆర్సీబీ రన్ రేట్ ఓ మోస్తరు స్థాయిలో కొనసాగింది.ఇక పతిరన బౌలింగ్‌లో బంతి తన హెల్మెట్ పైన తాకడంతో కోహ్లీ అసంతృప్తి వ్యక్తం చేశాడు. బంతి మరీ హైట్‌కు వెళ్లడంతో వైడ్‌గా ప్రకటించాలని అంపైర్ డిమాండ్ చేశారు. కానీ అంపైర్ పతిరనకు వార్నింగ్‌తో సరిపెట్టాడు. ఆ తరువాత కోహ్లీ తన బ్యాట్ ఝుళిపించాడు. రెండో బంతికి సిక్స్, మూడో బంతికి ఫోర్ బాది తన తడాఖా చూపించాడు. దీంతో, ఆ ఓవర్లో ఆర్సీబీకి ఏకంగా 16 పరుగులు దక్కాయి. మరోవైపు, ఈ ఓవర్‌లో రజత్‌కు మూడు సార్లు లైఫ్ లభించింది. ప్రత్యర్థులు వరుసగా క్యాచ్‌లు జారవిడచడంతో రజత్ కు లైఫ్ దక్కింది. అయితే, దూకుడు మొదలెట్టిన కోహ్లీ మరో భారీ షాట్ ఆడబోయి వికెట్ సమర్పిం చుకున్నాడు. నూర్ బౌలింగ్‌లో రవీంద్ర జడేజాకు క్యాచ్ ఇచ్చి 31 పరుగులకే వెనుదిరిగాడు. కోహ్లీ పరుగుల వరద పారిస్తాడనుకున్న తరుణంలో వికెట్ కోల్పోవడం అభిమానులకు నిరాశ మిగిల్చింది.



### ఆర్సీబీ గెలుపు దాహం

# తీర్చుకుంటుందా..

**తెలంగాణ ముచ్చట్లు, స్పోర్ట్స్ :**

మే నెల 21వ తేదీ, 2008. ఈ తేదీ ప్రత్యేకత ఏంటని అనుకుంటున్నారా.. చివరగా చెపాక్ స్టేడియంలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మ్యాచ్ గెలిచింది ఆ రోజే. దాదాపు 17 ఏళ్ల కింద చెన్నైని వాళ్ల సొంతగడ్డపై ఓడించింది ఆర్సీబీ. ఆ తర్వాత ఇన్నేళ్లలో ఎన్నిసార్లు మ్యాచులు జరిగినా చెపాక్‌లో ధోని టీమ్‌దే పైచేయి. టీమ్ నిండా స్టార్లతో బరిలోకి దిగినా ఎల్లో ఆర్మీని ఆపలేకపోయింది కోహ్లీ జట్టు. ఈసారి చరిత్రను తిరగరాయాలని బెంగళూరు.. మళ్లీ హిస్టరీ రిపీట్ చేయాలని సీఎస్కే పంతంతో ఉన్నాయి. ఈ నేపథ్యంలో రికార్డులు ఏం చెబుతున్నాయి, బలాబలాలు ఎలా ఉన్నాయి.. ఓవరాల్‌గా ఇవాళ ఈ రెండు జట్ల మధ్య జరిగే యుద్ధంతో గెలిచేదెవరు అనేది ఇప్పుడు చూద్దాం.. ఈ ఐపీఎల్‌ను సీఎస్కే గ్రాండ్‌గా స్టార్ట్ చేసింది. తొలి మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌ను ఓడించింది. రచిన్ రవీంద్ర, కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ మంచి ఫామ్‌లో ఉన్నారు. బౌలింగ్‌లో స్పిన్నర్లు నూర్ అహ్మద్, రవిచంద్రన్ అశ్విన్‌తో పాటు పేసర్ ఖలీల్ అహ్మద్ కూడా మంచి టచ్‌లో ఉన్నాడు. స్పిన్ అడ్డా అయిన చెపాక్ పిచ్‌పై సీఎస్కే స్పిన్నర్లను అడ్డుకొని పరుగులు చేయడం అంత ఈజీ కాదు. ఫస్ట్ మ్యాచ్‌లో డిఫెండింగ్ చాంపియన్ కేకేఆర్‌ను మట్టికరిపించడంతో కాన్ఫిడెంట్‌గా ఉంది బెంగళూరు. ఆ మ్యాచ్‌లో కోహ్లీ, సాల్ట్‌తో పాటు సారథి రజత్ పాటిదార్ బ్యాట్‌తో ఫామ్ చాటుకున్నారు. బౌలింగ్‌లో కృనాల్ పాండ్యా, జోష్ హేజల్‌వుడ్ రాణించారు. స్పిన్ వీక్‌గా ఉంది అనుకుంటే కృనాల్ ఆ లోటు కనపడనీయకుండా చేస్తున్నాడు.

**సీఎస్కే:**

మొదటి మ్యాచ్‌లో సీఎస్కే బ్యాటింగ్ తడబాటుకు గురైంది. రాహుల్ త్రిపాఠి, శివమ్ దూబె, సామ్ కర్రన్, దీపక్ హుడా రెండంకెల స్కోరు కూడా చేయలేదు. బ్యాటింగ్ లోపాల్ని అధిగమించకపోతే సీఎస్కేకు ఇబ్బందులు తప్పవు.

**ఆర్సీబీ:**

ఈ జట్టులో కృనాల్ ఒక్కడే కాస్త తెలిసిన స్పిన్నర్. సుయాష్ శర్మ ప్రతిభావంతుడే అయినా నిలకడగా వికెట్లు తీస్తాడని చెప్పలేం. అందునా తొలి మ్యాచ్‌లో అతడు ధారాళంగా పరుగులు ఇచ్చుకున్నాడు. స్పిన్‌కు స్వర్గధామం లాంటి చెపాక్‌లో ఒకవేళ కృనాల్ గనుక ఫెయిలైతే బౌలింగ్‌లో బెంగళూరుకు కష్టమే. అటు బ్యాటింగ్‌లో పడిక్కల్ టీమ్‌కు సమస్యగా మారాడు. అతడు సాధ్యమైనంత త్వరగా ఫామ్‌ను అందుకోవాలి.ఇప్పటిదాకా ఈ ఇరు జట్ల మధ్య 32 మ్యాచులు రిగాయి. ఇందులో ఒక దాంట్లో ఫలితం రాలేదు. మిగతా వాటిల్లో చెన్నై 21 మ్యాచుల్లో నెగ్గగా.. 11 మ్యాచుల్లో బెంగళూరు విజయం సాధించింది. అయితే చెపాక్‌లో మాత్రం ధోని టీమ్‌దే పైచేయి. ఇప్పటివరకు అక్కడ జరిగిన 9 మ్యాచుల్లో ఎనిమిదింట సీఎస్కే.. కేవలం ఒకే ఒక మ్యాచ్‌లో ఆర్సీబీ నెగ్గాయి.

**గెలుపు అంచనా**

చెన్నైకి హోమ్ గ్రౌండ్, స్పిన్ బౌలింగ్, హెడ్ టు హెడ్ రికార్డులు అనుకూలంగా ఉన్నాయి. అటు ఆర్సీబీకి బ్యాటింగ్ పవర్ స్ట్రెంగ్త్‌గా ఉంది. ఇరు జట్ల బలాబలాలు, రికార్డులు, ప్రస్తుత ఫామ్, హోమ్ అడ్వాంటేజ్.. ఇలా అన్నింటినీ పరిగణనలోకి తీసుకుంటే ఇవాళ్టి పోరులో చెన్నై నెగ్గడం ఖాయం.

# ఆస్ట్రేలియా టూర్‌లో సమంత బిజీ బిజీ..



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన సమంత ఇప్పుడు సినిమాలు కాస్త తగ్గించింది. మయోసైటిస్ బారిన పడినప్పటి నుండి కూడా సమంత తన పూర్తి దృష్టి ఆరోగ్యంపైనే పెడుతుంది. ఇక వీలున్నప్పుడల్లా విహర యాత్రలకి వెళుతూ రిలాక్స్ అవుతుంది. ఇప్పుడు సమంత ఆస్ట్రేలియా వెకేషన్ ఎంజాయ్ చేస్తుంది. సిడ్నీ వైల్డ్‌లైఫ్ పార్క్‌లో ఓ రోజంతా సరదాగా గడిపిన సామ్, ఆ అద్భుతమైన క్షణాలను కెమెరాలలో బంధించి సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫొటోలలో సమంత క్యాజువల్ డ్రెస్‌లో ఉన్నా మరింత క్యూట్‌గా కనిపిస్తుంది. అయితే సమంత అక్కడి అందమైన ప్రకృతిని, జంతువులని చూస్తూ చాలా మురిసిపోయింది. ఆస్ట్రేలియా వెకేషన్ పిక్స్‌లో సమంత బూడిద రంగు ఫుల్ స్లీవ్ చొక్కా, నీలిరంగు జీన్స్‌లో మెరిసింది. కౌబాయ్ క్యాప్ స్పెషల్ అట్రాక్షన్. ఇక తన పోస్ట్‌లో ప్రకృతి, జంతువులు, మంచి వైబ్స్! కంగారూలకు ఆహారం ఇవ్వడం నుంచి నిద్రపోతున్న కోలాల వరకు.. ఇది చాలా ఆనందమైన సమయం! ఆస్ట్రేలియన్ వన్యప్రాణుల కోసం వారు చేసే అద్భుతమైన పునరావాస పనులన్నింటికీ బృందానికి అభినందనలు అంటూ సమంత తన పోస్ట్‌లో పేర్కొంది. అయితే సమంత పోస్ట్‌కి ఓ నెటిజన్ ఈ ఫొటోలను ఎవరూ తీశారని అడగగా, దానికి సిడ్నీ టూర్ గైడ్ నయోమి అని సమాధానం ఇచ్చింది. అంటే సమంత వెకేషన్ పిక్స్ తీసింది అక్కడి లోకల్ టూరిస్ట్ గైడ్ అని చెప్పుకొచ్చింది. సమంత రాజ్ డీకే దర్శక ద్వయంలోని రాజ్ నిడుమోరుతో ప్రేమలో ఉందని కొద్ది రోజులుగా ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో అతనితో కలిసి ఆస్ట్రేలియా టూర్‌కి వెళ్లిందేమో అని నెటిజన్స్ బావిస్తున్నారు. ఇటీవల రాజ్‌తో ఎక్కువగా కనిపిస్తుంది సమంత. రీసెంట్‌గా ఈ జంట ఎంగేజ్మెంట్ కూడా చేసుకుందని, అందుకు సాక్ష్యంగా ఓ డైమండ్ రింగ్ కూడా చూపించారు. గత కొద్ది రోజులుగా వీరిద్దరి గురించి జోరుగా ప్రచారాలు సాగుతున్నా ఇద్దరిలో ఎవరు స్పందించడం లేదు. ఇక సమంత తదుపరి చిత్రం రాజ్–డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 3. ఈ సిరీస్ ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకోగా,ఈ ఏడాదే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక రాజ్–డీకే దర్శకత్వంలోనే 'రక్త్ బ్రహ్మాండం ది బ్లడీ కింగ్‌డమ్'వెబ్ సిరీస్ రూపొందుతుండగా, సామ్ నటిస్తున్నట్టు తెలుస్తుంది. ఇక సమంత స్వయంగా నిర్మిస్తున్న 'మా ఇంటి బంగారం'అనే చిత్రంలోనూ ఆమె మెరిసి అలరించనుంది.



## ఆసుపత్రిలో అందాల ముద్దుగుమ్మ..?

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

అందాల ముద్దుగుమ్మ మాళవిక శర్మ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు.. ముంబైలోని మహారాష్ట్రకు చెందిన ఈ ముద్దుగుమ్మ 2018లో సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది. మొదటి సినిమానే మాస్ మహారాజా రవితేజతో నటించే అవకాశం దక్కించుకున్న మాళవిక రెండో సినిమా రామ్‌తో కలిసి నటించింది. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఫెయిల్ అయిన కూడా ఇందులో ఆమె నటనకి మంచి మార్కులు పడ్డాయి. గోపీచంద్, సుధీర్ బాబు వంటి క్రేజీ హీరోలతోనూ స్క్రీన్ షేర్ చేసుకుంది. తెలుగులోనే కాదు తమిళంలో కూడా ఈ అమ్మడు సినిమాలు చేసింది. తమిళంలో జీవాతో కూడా ఓ సినిమా చేసింది. కానీ ఈ ముద్దుగుమ్మకు సరైన హిట్ మాత్రం పడడం లేదు. అదే సమయంలో చేసిన ప్రతి సినిమాలోనూ ఈ అందాల తార అభినయానికి మంచి మార్కులు పడుతున్నాయి. హీరోయిన్‌గా కెరీర్ కంటిన్యూ చేస్తూనే లాయర్ గా కూడా ప్రాక్టీస్ చేస్తోంది. కథానాయకగా ఆవిడ చేసినవి కొన్ని సినిమాలే అయినప్పటికీ.. యూత్ ఆడియన్స్, ఒక సెక్షన్ ఆఫ్ పీపుల్‌లో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే తాజాగా సోషల్ మీడియాలో ఈ అమ్మడు పెట్టిన పోస్ట్ ఒకటి నెట్టింట వైరల్‌గా మారింది. సాధారణంగా మాళవిక సోషల్ మీడియాలో తన హాట్ ఫోటోలు, రెగ్యులర్ అప్డేట్స్ ను షేర్ చేస్తూ ఫ్యాన్స్‌కి మంచి ట్రీట్ అందిస్తుంది. కానీ ఇప్పుడు మాళవిక సడెన్‌గా హాస్పిటల్‌లో కనిపించింది అది కూడా హాస్పిటల్ డ్రెస్‌లో. గ్లామరస్‌గా కనిపించే మాళవిక ఇలా ఆసుపత్రి డ్రెస్‌లో కనిపించే సరికి అందరు షాక్ అవుతున్నారు. తను షేర్ చేసిన వీడియోకి నవ్వండి, ఎందుకంటే అనుకోకుండా హాస్పిటల్ డ్రెస్‌లో ఇరుక్కునిపోయి, చుట్టూ ఏవేవో మిషన్స్ ఉన్నప్పుడు అంతకంటే ఏం చేస్తాం? అయినా ఈ డ్రెస్ లో కూడా అందంగా కనిపిస్తున్నాంటూ షేర్ చేసింది. అసలు మాళవిక హాస్పిటల్‌కు వెళ్లడం వెనుక ఉన్న కారణమేంటనేది తెలియక ఫ్యాన్స్ టెన్షన్ పడుతున్నారు.




## మరీ ఇంత ప్రేమనా?

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

టాలీవుడ్ హీరోలపై జపాన్ అభిమానులు తెగ ప్రేమని కురిపిస్తున్నారు. మొన్నటి వరకు ప్రభాస్, ఎన్టీఆర్‌లపై ప్రేమ కురిపించిన జపనీస్ ఇప్పుడు రామ్ చరణ్‌ని ఆకాశానికి ఎత్తుతున్నారు. గ్లోబల్ స్టార్ రాంచరణ్ 40వ బర్త్ డేను ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు ఎంతో అట్టహాసంగా జరుపుకున్నారు. జపాన్‌లో అయితే చరణ్ బర్త్ డేని ఓ రేంజ్‌లో సెలబ్రేట్ చేశారు. ఓ జపాన్ మహిళ అయితే రామ్ చరణ్‌పై ప్రత్యేక అభిమానాన్ని కనబరుస్తూ తన చీరపై తెలుగులో 'రామ్ చరణ్' అని రాయడమే కాకుండా, చెర్రీ ఫొటోను కూడా ముద్రించుకుంది. అలానే ఒక ప్రత్యేక టేబుల్ ఏర్పాటు చేసి, రాం చరణ్ ఫొటోలను దానిపై ఉంచి బర్త్ డే వేడుక జరిపించారు. తన టీషర్టులపై, సంచులపై, ఇతర వస్త్రాలపై కూడా చెర్రీ ఫొటోలను ముద్రించి చరణ్‌పై తమకున్న ప్రేమని చూపించారు. ఇప్పుడు ఆ ఫొటోలు సోషల్ మీడియా వేదికగా చక్కర్లు కొడుతున్నాయి. ఇక రామ్ చరణ్ నటించిన గేమ్ చేంజర్ సినిమాని జపాన్‌లో కూడా రిలీజ్ చేయాలంటూ అక్కడి ఫ్యాన్స్ డిమాండ్ చేస్తున్నారు. ఏదిఏమైన జపాన్ మహిళలు చరణ్‌పై ఇంత ప్రేమని కురిపించడం మెగా ఫ్యాన్స్ ఆనందం కట్టలు తెంచుకునేలా చేస్తుంది. ఇక రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఆయన తాజా చిత్రం ఆర్‌సీ 16 ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ సినిమాకు 'పెద్ది' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ ఫస్ట్ లుక్ వదిలారు. పోస్టర్‌లో రామ్ చరణ్ గుబురు గడ్డం, పొడవాటి జుట్టుతో ఊరమాస్ లుక్‌లో అదరగొట్టారు. చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ కథానాయికగా నటించనుండగా, శివరాజ్ కుమార్, బాలీవుడ్ నటుడు దివ్యేందు, జగపతిబాబు వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. సెన్సేషనల్ మ్యూజిక్ డైరెక్టర్ ఏఆర్ రెహమాన్ సంగీతాన్ని అందిస్తుండగా, మైత్రి మూవీ మేకర్స్, వృద్ధి సినిమాస్, సుకుమార్ రైటింగ్స్ సంస్థలు సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

## బాలయ్య సినిమాకి చిరంజీవితో ప్రమోషన్స్.. ట్విస్ట్..!



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

90లలో స్టార్ హీరోలుగా చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేష్ ఉన్నారు. వారి సినిమాలకి ప్రేక్షకులలో మంచి ఆదరణ ఉండేవి. ముఖ్యంగా మాస్ ఆడియన్స్‌ని చిరు, బాలకృష్ణ ఎక్కువగా అలరించేవారు. సంక్రాంతి సమయంలో ఈ ఇద్దరి హీరోల పోటీ మాములుగా ఉండేది కాదు. అప్పుడు మొదలైన ఈ వార్ 2023 సంక్రాంతికి వీరనరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య వరకు కొనసాగింది. మధ్యలో ఈ ఇద్దరు హీరోలు మధ్య చిన్న చిన్న మనస్పర్థలు వచ్చిన కూడా వ్యక్తిగతంగా వారిద్దరి మధ్య ఇప్పటికీ మంచి రిలేషన్స్ ఉన్నాయి. అయితే అప్పట్లో ఇద్దరి మధ్య పోటీ పీక్స్‌లో ఉన్నా కూడా బాలకృష్ణ సినిమా ని చిరంజీవి ప్రచారం చేయడం ఇండస్ట్రీని ఆశ్చర్యానికి గురిచేసింది. బాలకృష్ణ కెరీర్‌లో అద్భుత కళాఖండంగా నిలిచిన చిత్రం ఆదిత్య 369.. సింగీతం శ్రీనివాసరావు దర్శకత్వంలో గాన గంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం సమర్పణలో రూపొందిన ఈ చిత్రం అప్పటి ప్రేక్షకులకి సరికొత్త అనుభూతిని పంచింది. అయితే ఈ సినిమా సమయంలో నిర్మాతలు కాస్త అయోమయానికి గురయ్యారట. సినిమాలో కృష్ణకుమార్ పాత్ర ఎవరు పోషించినా ఫర్వాలేదు గానీ శ్రీకృష్ణదేవరాయలుగా బాలయ్య ఒప్పుకో కపోతే ఆపేయాలని నిర్మాతలు అనుకున్నారట. శ్రీకృష్ణదేవ రాయలు పాత్ర కు యన్టీఆర్ నటవారసుడైన బాలకృష్ణ మాత్రమే న్యాయం చేయగలరని అందరూ భావించి బాలయ్యని అడగ్గానే ఆయన మరోమాట లేకుండా సినిమాను అంగీకరించారు. సినిమా తెరకెక్కి సూపర్ డూపర్ హిట్ అయింది. ఈ సినిమాకి వచ్చిన క్రేజ్‌ని మరింత పెంచేందుకు గాను మెగాస్టార్ చిరంజీవితో ప్రమోషన్ చేస్తే బాగుంటుందనుకుని నిర్మాతలు భావించారు. ఈ క్రమం లో చిరంజీవిని కలిసి విషయం చెప్పగా సరే అన్నారు. ' ఈ సినిమా తెలుగువారికే గర్వకారణం. అందరూ చూసి ఆనందిం చండి' అంటూ చిరంజీవి ఇచ్చిన పిలుపు సినిమాకు కనకవర్షం కురిసింది. ఇక ఈ విషయాన్ని అయితే ఇద్దరు హీరోల ఫ్యాన్స్ చాలా గొప్పగా చెప్పుకునే వారు. 34 ఏళ్ళ క్రితం తెలుగు ఇండస్ట్రీని షేక్ చేసిన 'ఆదిత్య 369' సినిమా ఏప్రిల్ 4న రీ రిలీజ్ అవుతోంది. ఈ సినిమాని సాంకేతిక హంగులతో మరింత గొప్ప అనుభూతిని అందించేలా ముస్తాబుచేసి ప్రేక్షకుల ముందుకు తెచ్చే ప్లాన్ చేస్తున్నారు.

## క్రిష్ 4 కోసం మెగా ఫోన్ పట్టబోతున్న హృతిక్ రోషన్..!

**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన క్రిష్ సిరీస్ ఎంత పెద్ద హిట్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు క్రిష్ 4కి సంబంధించిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సినిమాని గతం కన్నా మరింత ప్రతిష్టాత్మకంగా రూపొందించాలని అనుకుంటున్నట్టు రాకేష్ రోషన్ తెలిపారు. –కోయి మిల్ గయా– లో సందడి చేసిన జాదూ కూడా ఇందులో కీలక పాత్ర పోషిస్తున్నట్లు హింట్ ఇచ్చారు. అలాగే–క్రిష్ –4– పూర్తిగా అంతరిక్షంలో జరిగే అద్భుతమని స్పష్టం చేసారు. అయితే ఈ ప్రాజెక్ట్‌ని టేకప్ చేసే డైరెక్టర్ విషయంలో కొంత సస్పెన్స్ అయితే నెలకొంది. రాకేష్ రోషన్ తెరకెక్కిస్తారా, లేకుంటే కొత్త దర్శకుడిని తెరపైకి తీసుకు వస్తారా అన్న సందేహం అందరి మదిలో మెదిలింది. ఈ క్రమంలో క్రిష్ 4 కోసం హీరోనే డైరెక్టర్‌గా మారుతుడున్నాడు. హృతిక్ రోషన్‌ఈ చిత్రాన్ని డైరెక్ట్ చేయాలని నిర్ణయించుకున్నారు.

## వెంకటేశ్‌తో సినిమా చేయబోతున్న హరీశ్ శంకర్.?



**తెలంగాణ ముచ్చట్లు, సినిమా :**

ఇటీవల విడుదలైన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించాడు టాలీవుడ్ స్టార్ హీరో విక్టరీ వెంకటేష్. దర్శకుడు అనిల్ రావిపూడి రూపొందించిన ఈ చిత్రం పూర్తి కామెడీ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను ఆకర్షించడంలో విజయవంతమైంది. ఈ సినిమా ద్వారా వెంకటేష్ తన కెరీర్‌లో అతిపెద్ద బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు రూ.300 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టాడు. అయితే ఈ సినిమా విజయంతో ఉత్సాహంగా ఉన్న ఈ స్టార్ హీరో, తన తదుపరి చిత్రాన్ని సిద్ధం చేసే పనిలో నిమగ్నమైనట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వెంకటేష్ వివిధ దర్శకుల నుంచి కథలు వినడంలో బిజీగా ఉన్నాడని సమాచారం. ఈ సందర్భంలోనే ప్రముఖ దర్శకుడు హరీష్ శంకర్ కూడా ఓ కథను వెంకటేష్‌కు వినిపించినట్లు తెలుస్తోంది. ఈ కథ వెంకీకి నచ్చడమే కాకుండా, నిర్మాత సురేష్ బాబు కూడా దీన్ని ఆమోదించినట్లు వార్తలు వస్తున్నాయి. సినీ వర్గాల్లో ఈ ప్రాజెక్ట్‌ను వెంకటేష్ ఖరారు చేసినట్లు చర్చలు జరుగుతున్నాయి. ఈ చిత్రం వెంకటేష్ కెరీర్‌లో 77వ సినిమాగా రానున్నట్లు సమాచారం. త్వరలోనే ఈ సినిమాను అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని సినీ సర్కిల్స్‌లో టాక్ నడుస్తోంది. సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా తర్వాత హరీశ్ శంకర్‌కి అసలు హిట్ లేదన్న విషయం తెలిసిందే. దువ్వాడ జగన్నాథం సినిమా కలెక్షన్స్ సాధించిన కూడా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక రీసెంట్‌గా మిస్టర్ బచ్చన్ అంటూ వచ్చి డిజాస్టర్‌ను అందుకున్నాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసి మీదా ఉన్న హరీశ్ శంకర్ ప్రస్తుతం వెంకీమామ కోసం సాలిడ్ కథ రెడీ చేసినట్లు తెలుస్తుంది.

Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala, Dharmasag Hanmakonda, 506151.Editor:BOLLEPAKA RAJESH. RNI:TELTEL/2013/ 88710. Contact: 9493669669. Email: telanganamuchatlu.in@gmail.com.Website : www.telanganamuchatlu.in